



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 31 మే 2025

పేజీలు 11




### ప్రసాద్ కొంపముంచుతున్న...

## ఓ టిడిపి నాయకుడి నోటి దూల!

- సచివాలయ ఉద్యోగిపై బూతు పురాణం
- మున్సిపల్ కార్యాలయం వద్ద అర్ధరాత్రి వరకు ఉద్యోగుల ఆందోళన
- చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించమంటూ హెచ్చరిక

అనంతపురం, మేజర్ న్యూస్ :తాను ఫలానా తనను ఎవరు ఏమి చేయలేరు అనే అహంకారంతో ఓ టీడీపీ చోటా నాయకుడు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఎదురుగా ప్రధాన రోడ్డును ఆక్రమించి ఓ క్యాంటీన్ ఏర్పాటు చేశాడు. అది కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం యొక్క ప్రధాన గేటును మూసివేసి ఏర్పాటు చేయడం అప్పటినుండి ఇప్పటికి కూడా దుమారం రేగుతోంది. ఇది సరిపోదని ఆ చుట్టుపక్కల ఏర్పాటు చేసుకున్న బంకులు, తోపుడు బండ్లు వాళ్ళ నుండి కూడా నెలనెలా

మిగతా 2లో

### ధర్మవరం ఐసీడీఎస్‌లో

## అవినీతి తిమింగలం..

- ఒక్కొక్క పనికి ఒక్కో రేటు పెట్టి వసూళ్లు
- పదోన్నతులుంటే చాలు కల పండినట్లె
- పోషణ్ బీ... పదైబీ కార్యక్రమం మాటున దోపిడీ
-వైసీపీకి చెందిన ఇద్దరు యూనియన్ నాయకురాళ్ల సహకారం

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఐసీడీఎస్ లో అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. అక్కడ ఓ మేడం చేసే అవినీతి అక్రమాలు చూసి ముక్కున వెలేసుకొనే పరిస్థితి అక్కడ నిత్యం నెలకొంటోంది. దీంతో ఆశాఖలోనే కమీషన్ల మేడమంటూ ముద్దుగా పిలుచుకునే పరిస్థితి అక్కడ ఏర్పడుతోంది. ప్రతి పదోన్నతికి, ప్రతిబిల్లుకు కమీషన్ చెల్లించుకోనిదే ఒక్క ఫైలు కూడా ముందుకు కదలని పరిస్థితి కూడా లేకపోలేదు. అధికార పార్టీనా మరెవరైనా సరే ఎవరైనా నాకు జాం తానై... నాది నాకు ముట్టాల్సిందే. లేదంటే ఎన్నెన్నో కొర్రీలు వేస్తూ కాలయాపన చేస్తూ అవతలి వ్యక్తులను ఇబ్బందులు పాలు చేయడంలో ఆ మేడం ది అందవేసిన చెయ్యి. సూక్ష్మంగా చెప్పాలంటే ఆ మేడం ఐ సి డి ఎస్ అభివృద్ధిని మరచి అవినీతి



అక్రమాలలో మునిగితే లే పరిస్థితి ఏర్పాడుతొందని పలువురు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆ మేడం బాధ్యతలు తీసుకోగా ప్రభుత్వం మారిన ఆమె కుర్చీ కదలకపోవడమే ఆమెలో వచ్చిన మనోధైర్యం. ఆ ధైర్యము తొనేమో ఎవరైనా ఎదిరిస్తే చాలు వారిని చిత్రహింసలకు గురి చేయడం పరిపాటిగా మారింది. ఈ అవినీతి తిమింగళానికి వైసిపి తో అంటకాగిన ఇద్దరు అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్ళు అవినీతిలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. పదోన్నతలుంటే లక్షల్లో ముట్టజెప్పాల్సిందే:- అడిగినంత ముడుపులు చెల్లిస్తే అర్హులుగా గుర్తించి పదోన్నతలు కల్పించడంలో ఆ మేడం దిట్ట. లక్ష్మీ చెన్నకేశవ పురం లో ఓ మహిళ అంగవైకల్యం లేకపోయినా తనకున్న

మిగతా 4లో

### కష్టపడే ప్రతి వైకాపా నాయకుడికి

## సముచిత స్థానం కల్పిస్తాం

### - నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌడనకుంట గ్రామ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణం నందు మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్ ఆధ్వర్యం లో శుక్రవారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు మాట్లాడుతూ, గ్రామస్థాయి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ మరొక్కసారి ముఖ్యమంత్రి చేసుకుందామని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. గత వారం మండల స్థాయి అనుబంధ కమిటీ నాయకులను పార్టీ అధిష్టానం ప్రకటించడం జరిగింది. ఈ అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ మీకు ఇచ్చినటువంటి పదవికి న్యాయం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని ఏ కష్టం వచ్చినా వారికి తోడుగా ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయవలసిందిగా ఆయన కోరారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో అనుబంధ కమిటీలు పుష్కలంగా ఉన్నాయని ఆ కమిటీలో ఎవరినైతే చేర్చాలో వాళ్ళు ఆ గ్రామంలో పార్టీ కోసం కష్టపడిన వాళ్లు అయి ఉండాలని వారికి పార్టీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని గుర్తు చేశారు. అలానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని ప్రభుత్వం పై వ్యంగ్యస్త్రాలు విసిరారు. సాంఘిక అభివృద్ధి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతా మంచిదేమో అన్నారు సంక్షేమం అంటే ఈ ప్రభుత్వానికి నచ్చని పని అని, అందుకే విద్య వైద్య రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేయడం, పొలిటికల్ డెవలప్మెంట్ అంటే రెడ్బుక్ పాలనతో ప్రశ్నించిన వారి మీద అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో దళితులు మైనారిటీలు అణగారిన వర్గాల మీద దాడులు జరగడం చాలా హేమమైన చర్య కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్సిఆర్బి వివరాల ప్రకారం దేశంలో దళితులపైన జరుగుతున్న దాస్టికాలు ఏపీలోనే అధికంగా జరుగుతున్నాయని ఆరోపించారు. అనంతరం మండల స్థాయి పార్టీ భవిష్యత్తు కార్యాచరణలపై మాట్లాడుతూ పార్టీలో అంతర్గత విభేదాలు సర్వసాధారణమని రాబోవు రోజులలో ప్రతినెల మండల



మిగతా 2లో

### ముసలమ్మ ఆలయం ఎదుట

## భక్తుల మౌన ప్రదర్శన



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :చిక్క వడియార్ చెరువుకి గండి పడినప్పుడు అందులోకి దూకి బుక్కరాయసముద్రం గ్రామం కోసం ప్రాణ త్యాగం చేసి గ్రామాన్ని కాపాడిన ముసలమ్మ దేవాలయ స్థలం కాపాడు కోవడం కోసం అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని బుక్కరాయసముద్రం గ్రామస్తులు, అమ్మవారి భక్తులు స్పష్టం చేశారు. దేవాలయ స్థలం 25 సెంట్లు కొందరు వ్యక్తులు ఆన్లైన్లో ఎక్కించుకున్నారని తెలియడంతో ఆందోళన చెందిన భక్తులు శుక్రవారం వందల సంఖ్యలో దేవాలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఎదుట మౌన ప్రదర్శన నిర్వహించారు. దేవాలయ స్థలం కాజేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. అమ్మవారి స్థలాన్ని కాపాడుకోడానికి ఎందాకైనా పోరాడదామని అని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సూర్యనారాయణ రెడ్డి సుశీలమ్మ, నందినేని మల్లికార్జున, సాకే నారాయణస్వామి, కేశన్న, పురుషోత్తం, చికెన్ నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

02 సూర్య శనివారం ॥ 31 మే 2025 ॥ గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల ANANTAPURAMU అనంతపురము www.suryaa.com

# కష్టపడే ప్రతి వైకాపా నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తాం

మొదటి పేజీ తరువాయి

పర్యటన కార్యక్రమం నిర్వహిస్తామని, వ్యక్తుల వెనుక నడిచే కార్యకర్తగా కాకుండా పార్టీని నమ్ముకుని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ పార్టీని బలోపేతం చేసి రాబోయే లోకల్ బడి ఎన్నికల్లో సత్తా చాటాలని మండల నాయకుల సమక్షంలో హాజరైన నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు, ఎంపీపీ ఈరన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న, బీసీ సెల్ అధ్యక్షులు శివకుమార్, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, రంజిత్ కుమార్, మాజీ డైరెక్టర్లు వీరకేతరాయ, గగన, సర్పంచ్ లు, ఎంపీటీసీలు నారాయణ గౌడ్, హనుమంతరాయప్ప, నాగభూషణం, మంజునాథ్, వార్డు మెంబర్లు, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాంపును సందర్శించిన కర్నూల్ గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద నిర్వహిస్తున్న 6. ఆంధ్ర బెటాలియన్ ఎన్ సి సి క్యాంపును శుక్రవారం కర్నూలు గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్ సి సి క్యాడెట్ల శిక్షణా శిబిరాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అంతర్జాతీయ యోగా శిబిరాలకు క్యాడెట్ లను సిద్ధం చేయాలన్నారు. వికసిత్ భారత్ 2047 పైన క్యాడెట్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీ టి స్టాప్ ఏఎన్ఓ లు పావని, నవీన్ కుమార్, ఎం ఎం డి మొదస్సర్, ఎం. సంతోష్ లు మాట్లాడారు. ఈ క్యాంపులో అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న 6. ఆంధ్ర బెటాలియన్ కల్నల్ ఎం ఎస్ కులకర్ణి ని అభినందించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో యోగా శిక్షణ తరగతులు



గుమ్మగట్ట , మేజర్ న్యూస్ : జూన్ 21వ తేదీన నిర్వహించే నేషనల్ యోగ డే లో అందరూ పాల్గొని విజయవంతం చేయాల ని ఎంపీడీవో రామకృష్ణ పిలుపు ఇచ్చారు. ఈమేరకు ఆయన మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ల ద్వారా నిర్వహించిన యోగా శిక్షణలో ఆయన పాల్గొన్నారు. యోగా ట్రైనర్ల ద్వారా సచివాలయ సిబ్బందికి, గ్రామస్థాయిలోని ప్రజలకు రేపటి నుంచి యోగ పై శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ఈ యోగా పై గుమ్మగట్ట గ్రామ పంచాయతీలో ర్యాలీ నిర్వహించి. గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీవో బి రామకృష్ణ మాట్లాడుతూ యోగాలో, ఆరోగ్యాన్ని పెంపొందించెందుకు శ్వాసకోస సంబంధమైన ఆరోగ్యం కోసం, రకరకాల ప్రాణాయామం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరచడం, అందులో భాగంగా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, ప్రశాంత జీవితానికి యోగా ఉపయోగపడుతుందని అందరు యోగాను అలవాటు చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్ డి జయరాం, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి ,మాస్టర్ ట్రైనర్స్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వేసవి బడిని సందర్శించిన డిసిసి అధ్యక్షుడు యంహెచ్ ఇనాయతుల్ల




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల లో జరుచున్న 27వ సంవత్సరం ఉచిత వేసవి బడిని శుక్రవారం సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా సందర్శిం చారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యంఁ కిఫాయతుల్లా హాజరయ్యారు. ఉచిత వేసవిబడి నిర్వాహకులు కె. సాయికళ కె.మాళప్ప దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి బడి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యంఁ కిఫాయతుల్లా మాట్లాడుతూ చదువు విషయంలో అంతరాత్మను కూడా నమ్ముకుండా పట్టుదలతో చదివి భవిష్యత్ ను బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు తెలియచెప్పారు. ఈ శుభ సందర్భంగా డిసిసి అధ్యక్షులను, కో ఆర్డినేటర్ లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఇనాయతుల్లా విద్యార్థులకు రాత పుస్తకాలను తీసుకొచ్చి వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.మాళప్ప, కె. సాయికళ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం.సి గంగాధర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సరఫరా కాని శుద్ధ జలం



అగళి మేజర్ న్యూస్: మండలంలోని ప్రజలు 10 ఏళ్లుగా ఫిల్టర్ వాటర్ తాగుతూ బాగా అలవాటు పడ్డామని ఇప్పుడు మామూలు నీరు తాగలేక పోతున్నామని ప్రభుత్వం సరఫరా చేసే ఫిల్టర్ వాటర్ వారం రోజులుగా సరఫరా చేయకపోవడంతో ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలోకి వెళ్లి తెచ్చుకుంటున్నామని ప్రభుత్వంపై మహిళలు శాపనార్థాలు పడుతున్నారు..అగళి లో ఉన్న మెగా మదర్ ప్లాంట్ కు ఒక్కు బోరు నీరు మాత్రమే వస్తున్నాయని ఇందులో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండడంతో మదర్ ప్లాంట్ ను మూసివేశారు. రో ఖ్లలో ఏర్పాటుచేసిన మెగా మదర్ ప్లాంట్ నుంచి ట్రాక్టర్ల సహాయంతో రోజుకు ఒక్కసారి మాత్రమే వాటర్ ప్లాంట్ కు నీటిని సరఫరా చేస్తున్నారు. అగళి పట్టణానికి రెండు వాటర్ ప్లాంట్లను మాత్రమే ఏర్పాటు చేశారు . అగళి పట్టణంలో సుమారు 10వేల జనాభా ఉంటూ తాగడానికి మంచినీరు దొరకక అల్లాడిపోతున్నారు. కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులైన స్పందించి కనీసం మండల కేంద్రానికి అయినా శుద్ధ జలం నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

## ప్రసాద్ కొంపముంచుతున్న... ఓ టిడిపి నాయకుడి నోటి దూల!

మొదటి పేజీ తరువాయి

అద్దెలు కూడా వసూలు చేస్తున్నాడు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఈయన ఎన్ని చేసినా ఏ ఒక్క అధికారి కూడా అటువైపు చర్యలకు ఉపక్రమించకపోవడంతో ఇతని ఆగడాలు మరింత హద్దు దాటయని తెలిసింది. ఈయన ఏకంగా టిడిపి పార్టీకి చెందిన ఓ రాష్ట్ర నాయకుడి కుమారుడిని కూడా కొట్టారని తెలుస్తుంది. ఇది సరిపోదని ఓ సచివాలయ ఉద్యోగిపై ఈయన ప్రదర్శించిన నోటి దూల ప్రస్తుతం అనంతనగరంలో వైరల్ గా మారింది. శుక్రవారం సచివాలయ ఉద్యోగులు వందల సంఖ్యలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద అర్ధరాత్రి వరకు ఆందోళన చేపట్టారు. సచివాలయ ఉద్యోగ బాధితునికి అండగా తామున్నామని తమ జోలికి వస్తే ఎవరిని వదలమని హెచ్చరించారు. అయితే ఈ నోటి దూల నాయకుడిని అనంతపురం ఎమ్మెల్యే ప్రసాద్ వెనకేసుకొస్తారా, ఉద్యోగుల వైపు నిలుస్తారా అన్నది నేటితో తెలియనుంది. అయితే సచివాలయ ఉద్యోగులు మాత్రం నేడు జిల్లా ఎస్పీని కలిసి టిడిపి నాయకుడి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిసింది.




ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఎదురుగా ప్రధాన రోడ్డును ఆక్రమించి క్యాంటీన్ ఏర్పాటు చేసుకున్న రాజేష్?? దాచిన చిత్రం

## బదిలీల్లో అన్యాయం చేశారు.. డబ్బులిచ్చిన వారికే న్యాయం చేశారు..

- బదిలీల్లో అవతకవకలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా
- జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నాల్గోవ తరగతి ఉద్యోగి తిప్పయ్య ఆవేదన



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో నాల్గోవ తరగతి ఉద్యోగుల బదిలీల్లో అధికారులు తనకు అన్యాయం చేశారని... బదిలీల్లో ముందుగానే డబ్బులు ఇచ్చిన ఉద్యోగులకు మాత్రమే వారి కావాల్సిన స్థానాల్లో బదిలీలు చేపట్టి.. న్యాయం చేశారని...నాల్గోవ తరగతి ఉద్యోగి యం.తిప్పయ్య శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడికి కిడ్నీ రోగంతో బాధపడుతున్నాడని... కుమారుడి చికిత్స కోసం రెగ్యులర్గా కర్నూలు వెళ్లాల్సి వస్తోందని...తనకు జిల్లా కేంద్రంలోని బాలుర వసతి గృహంలోనే ఉంచాలని ధరఖాస్తు చేసుకున్నానని... మెడికల్ సర్టిఫికెట్ అందచేసినా.. అధికారులు అనేక నిబంధనలు చెబుతున్నార్నారు. బదిలీల కౌన్సిలింగ్ కేవలం పార్మాలిటి కోసం నిర్వహించారు తప్ప... ఎవరికి ఎక్కడ బదిలీలు చేయాలన్నది కొందరు అధికారులే ముందే నిర్ణయించి అంతా తానై నడిపించి భారీగా ముడుపులు వసూలు చేసుకుని.. బదిలీల్లో అర్హులైన వారికి అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. బదిలీల్లో నాకు న్యాయం చేయాలని, బదిలీల్లో జరిగిన అవకతవకాలపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తానని తిప్పయ్య తెలియజేశారు.

## ఘనంగా ఆయుష్ వైద్యాధికారి మల్లేశ్వరమ్మ పదవీ విరమణ

- వైద్యాధికారి మల్లేశ్వరమ్మ సేవలు మరువలేనివి
- ప్రాథమిక వైద్యాధికారి శివకృష్ణ



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్యశాలలో గత 15 సంవత్సరాలుగా ఆయుష్ వైద్యాధికారిగా ఆయుర్వేదం చికిత్సలతో మండల ప్రజలకు ఎనలేని సేవలు అందించిన ఆయుష్ వైద్యాధికారి మల్లేశ్వరమ్మ సేవలు మరువలేనివి ప్రాథమిక వైద్యాధికారి శివకృష్ణ అన్నారు శు క్రవారం స్థానిక వైద్యశాలలో మల్లీశ్వరమ్మ పదవీ విరమణ సభను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వైద్యాధికారిణిగా ఆమె అందించిన సేవలను తోటి వైద్య సిబ్బంది గుర్తుకు చేశారు అదేవిధంగా మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించేదని గ్రామ ప్రజలు కొనియాడారు అనంతరం వైద్యాధికారి శివకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదని కానీ వైద్యులకు రిటైర్మెంట్ ఉండదని ఎల్లప్పుడూ సేవలు చేస్తూనే ఉండవచ్చునని తెలిపారు ప్రాథమిక వైద్యశాల సహోద్యోగులు వైద్యాధికారి మల్లేశ్వరమ్మ విజయ భాస్కర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శివప్రసాద్ , మూర్తి ,అరుణ , శ్రీధర్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు , వైద్య సిబ్బంది , బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు .

## చట్టాలు, పౌర హక్కుల గురించి అవగాహన..

### డిఎస్పీ విజయ్ కుమార్

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగంలోని చట్టాలు పౌర హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పుట్టపర్తి డిఎస్పీ విజయ్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం పుట్టపర్తి సమీపంలోని కర్ణాటక నాగిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ విజయ్ కుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ, రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు. తాజాగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగన్న గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేయవద్దు

**-ఎస్సీ, ఎస్టీలు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించండి - తహసిల్దార్ షర్మిల**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీలు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని అనవసరంగా ఎస్సీ ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేయవద్దని తహసిల్దార్ షర్మిల సూచించారు. మండల పరిధిలోని హనిమి రెడ్డిపల్లి గ్రామంలో ప్రజల ప్రాథమిక హక్కుల పై శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తహసిల్దార్ షర్మిల, మండల పరిషత్ ఏవో పి దామోదరయ్య, సబ్ డివిజనల్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్, హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో ఎస్సీ ఎస్టీ ప్రజలు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం చేస్తామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అంబేద్కర్ ఆశయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారుతమ్మ, విఆర్ఓ మధుసూదన్, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఉపాధి పనుల పరిశీలన




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉపాధి కూలీలు ఎలాంటి ప్రమాదాలకు చోటు లేకుండా ఉపాధి పనులు సక్రమంగా చేసుకోవాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ సూచించారు. మండలంలోని మోపిడి గ్రామ పరిధిలో ఉపాధి కూలీలు చేస్తున్న కాలువ పూడిక తీత పనులను ఎంపీడీవో రవి ప్రసాద్ ఏపీవో విమల తో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధి వేతన దారులు రూ.306లు వచ్చే విధంగా పనులు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో వ్యవసాయ కూలీలు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళకూడదని, ప్రభుత్వం ప్రతి ఒక్కరికి జాబ్ కార్డ్ మంజూరు చేసి, వంద రోజులు పాటు పనులు కల్పిస్తుందని ఎంపీడీవో రవి ప్రసాద్ ఉపాధి కూలీలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సహాయకులు, తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ జంగిడి గోవిందు పాల్గొన్నారు.

## పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

**-ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్ష ప్రదర్శించకుండా ప్రభుత్వం కల్పించిన పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా తెలిపారు. మండలంలోని ఆమిద్యాల పంచాయతీ పరిధిలోని మూలగిరి పల్లి గ్రామంలో శుక్రవారం రెవిన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు సమానమన్న భావన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన హక్కులతో పాటు తమ వంతు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రామకృష్ణ, వీఆర్వో ఉల్లిగప్ప, గ్రామ సర్వేయర్ భాస్కర్, సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల కళ్ళల్లోకి ఇసుక కొడుతున్న ట్రాక్టర్లు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న వారు పైన తార్పలు కట్టకుండా ఉండడం వలన ప్రజల కళ్ళల్లోకి ఇసుక పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. కనేకల్ మండల పరిధిలోని గంగలాపురం రొద్దుమర్రి ఆదిగానపల్లి గ్రామాల వద్ద గల ఇసుక దిబ్బల నుండి ఇసుకను తరలించే వాహనదారులు జాగ్రత్త పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గాలికాలం మొదలైంది ఈ గాలి వేగానికి ఇన్సూరెన్స్ ట్రాక్టర్లతో తరలిస్తున్న ఇసుక రేణువులు వెనక వచ్చే ద్విచక్ర వాహ నదారులు మరియు ప్రజల కళ్ళల్లోకి పడుతున్నట్లు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాహనాల్లో ఇసుక తరలించే సమయంలో వాహనదారులు ఇసుక పైన పట్టాలు కప్పుకుని ఇసుకను తరలించేలా చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు స్పందించి ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాన్ని అందించండి

**-వినాయక సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించిన జెడి ఉమామహేశ్వరమ్మ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ వినాయక సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ను జెడి ఉమామహేశ్వరమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు 50,592 క్వింటాలు వేరుశనగ, 2,380 క్వింటాలు కందులు, 45 క్వింటాలు కొర్రలు, 800 క్వింటాలు వరి, పెసలు 60 క్వింటాలు, అలసందల 60 క్వింటాలు, పచ్చరొట్టె విత్తనాలు 207 క్వింటాలు జిల్లాకు మంజూరైనట్లు జెడి తెలిపారు. శుక్రవారం నుంచి జిల్లావ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ మొదలయ్యాయని, వేరుశనగ విత్తనం 148 రైతు సేవా కేంద్రాల్లో 18 వేల క్వింటాలు పొజిషన్ చేశారని, వేరుశెనగ విత్తనం క్వింటాల్ ధర రూ.9300లు 40% సబ్సిడీ రూ.3720లు రైతు ధర (వాటా) రూ.5580లు (క్వింటాలుకు) అలాగే కందులు క్వింటాల్ రూ.10950లు 30% సబ్సిడీ రూ.3285లు రైతు (ధర) వాటా రూ.7665లు అని, పెసలు 30% సబ్సిడీతో, వరి 11.6% సబ్సిడీతో, కొర్రలు 50 శాతం సబ్సిడీతో అందిస్తామని జెడి తెలిపారు. ప్రభుత్వం సూచించిన ప్రమాణాల ప్రకారం రైతులకు నాణ్యమైన విత్తనాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, టెక్నికల్ ఏవో రాకేష్ నాయక్, శ్రీ వినాయక సీడ్స్ ప్రోపరేటర్ వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనపు ప్యాకెట్లు పంపిణీ

**- శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో రోగులకు, సహాయకులకు 380మందికి భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సేవాదాతగా శ్రీ సత్య సాయి సేవా సమితి వారు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పుట్టపర్తి బాబా ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతోషంగా, తృప్తిగా ఉందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. సేవా దాతల సహాయ సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు సేవాదాతలుగా రావాల్సిన మన వారు సెల్ నెంబర్ 9966047044 కు గాని 90 30444065 కు గాని సంప్రదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి చేస్తున్న ఈ సేవలు ఎంతోమందికి స్ఫూర్తిని ఇస్తాయని, గ్రామీణ పట్టణ ప్రాంతాల పేద రోగులకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణ చేయడం పట్ల వారు సిబ్బంది తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాయలసీమ దళిత సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తగరం రామాంజినేయులు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎగ్గల శ్రీనివాసులు ఆదేశాలు మేరకు, జిల్లాలో కొత్త కమిటీల నియామకంలో భాగంగా అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులు బండారి సురేంద్ర బాబు ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గంలోని గుంతకల్లు టౌన్ కమిటీ కి సంబంధించిన నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రాయలసీమ దళిత సంఘం యువజన విభాగం గుంతకల్లు టౌన్ ప్రెసిడెంట్ గా మనవి మణిశంకర్, వైస్ ప్రెసిడెంట్ గా పవన్ కుమార్, జనరల్ సెక్రటరీ గా నెట్టికంటి పవన్ కుమార్, కోశాధికారి గా ఎం కళ్యాణ్ కుమార్ లుగా మరియు నూతన సభ్యులు కూడా ఎన్నుకోవడం జరిగింది. ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల ప్రతి ఒక్కరినీ కలుపుకొని వారి సమస్యలు మన సమస్యలు గా మరియు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న దాడులు అరాచకాలు మరియు రాజ్యాంగం నకు కల్పించిన హక్కులుకు భంగం కలుగుతున్నాయి. దళితుల కోసం, మనకు ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి ఒక్క పథకం, రుణాలు, మరియు ఇతర చట్టపరమైన పోరాటాలు కోసం కృషి చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ దళిత సంఘం అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులు బండారి సురేంద్ర బాబు మరియు నూతన కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## జూన్ 1న జిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక




**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలుర ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జూన్1న ఆదివారం సత్యసాయిజిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక జరుగుతుందని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, జిల్లా హాకీ అసోసియేషన్ సెక్రటరీ బంధనాధం సూర్యప్రకాశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీల్లో ఎంపికైన మహిళల జట్టు హాకీ ఆం ధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో భీమవరంలో జూన్ 6 నుండి 8వతేదీ వరకు జరిగే 15వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీల్లో పాల్గొంటారు. అక్కడ ప్రతి కనబరచిన క్రీడాకారిణిలను ఆగస్టు 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు కాకినాడలో జరిగే 15వ జాతీయస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనేందుకు హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక జరుగుతాయి. ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణిలు 01-01-2006 తరువాత జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారిణిలు తమ వెంట ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్లు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

## 2వ తేది గుత్తికి కలెక్టర్ రాక

**గుత్తి, మేజర్ న్యూస్ :** జూన్ 2వ తేదిన పట్టణానికి జిల్లా కలెక్టర్ దా వినోద్ కుమార్ విచ్చేస్తున్నట్లు తహశీల్దార్ డి ఓబులేసు శుక్రవారం విలేకరులకు ప్రకటనలో తెలిపారు. 2వ తేది పట్టణంలోని కోటపై జరగనున్న యోగాంధ్రలో భాగంగా యోగ కార్యక్రమంలో కలెక్టర్ హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సోమవారం పట్టణంలో గుత్తి ఆర్ యస్ వసుధ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే ప్రజావేదిక కార్యాలయంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యల అర్జీలను తీసుకుంటారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు.

# విత్తన వేరుశనగ కాయల ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించిన జెడిఎ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని విత్తన వేరుశనగ కాయల ప్రాసెసింగ్ యూనిట్లను వ్యవసాయ శాఖ జెడిఎ ఉమామహేశ్వరమ్మ, ఏ డి ఏ రవికమార్ శుక్రవారం పరిశీలించారు. తొలుత జిల్లా కేంద్రం సమీపంలోని విజయ ఆగ్రో సీడ్స్, నందీశ్వర ఆగ్రో ఏజన్సీస్ , వెంకటేశ్వర ట్రేడర్స్ లో విత్తన వేరుశనగకాయల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వాహకులు తప్పనిసరిగా విత్తన కాయలను పంపిణీకి సిద్ధం చేయాలని సూచించారు.

# శ్రీ కంఠపురంలో క్రొత్త ప్రొటెక్షన్ వాల్, సీసీ రోడ్డు ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో శ్రీకంఠపురం బ్రిడ్జి దగ్గర క్రొత్త ప్రొటెక్షన్ వాల్ మరియు సీ.సీ రోడ్డును మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ శ్రీకంఠపురం దగ్గర జాతీయ రహదారి నిర్మించడం వలన ఆ ఏరియా అంతా తగ్గుదలకు గురైనదనీ అందువలన చెరువు నీళ్ళు ఇళ్లల్లోకి వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో వారి శ్రేయస్సు కోసం మునిసిపల్ సాధారణ నిధుల నుండి రూ.39.50లక్షలతో క్రొత్త ప్రొటెక్షన్ వాల్ మరియు సీ.సీ. రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇక నుండి చెరువు నీళ్ల వలన ఎటువంటి ఇబ్బంది ఉండదని, రాబోవు మూడు నెలల్లో శ్రీకంఠపురంలో క్రొత్త సీ.సీ. రోడ్లు కాలువలు నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గిరీష్ కుమార్, దుర్గా మంజుల, అంజలి రెడ్డి, టీడీపీ నాయకులు ప్రెస్ వెంకటేష్, దుర్గా నవీన్, కదిరప్ప, తిమ్మయ్య, చెరువు వెంకటేష్, గంగాధర్, బీజేపీ నాయకులు ఆదర్శ్, ఉదయ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పౌర హక్కులను సద్వినియోగం చేసుకోండి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : ప్రతి పౌరుడు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పెద్దవడుగూరు తాసిల్దార్ ఉషారాణి ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెద్దడుగూరులో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని వాటితో పాటు సమాజంపై తమ బాధ్యతను కూడా కలిగి ఉండాలని వారు అన్నారు. ప్రధానంగా గ్రామాలలో ప్రతి పౌరుడు తమ చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రత పై దృష్టి కేంద్రీకరించి అపరిశుభ్రత నిర్మూలన తమ కర్తవ్యం గా భావించాలని దీనిని ప్రధాన బాధ్యతగా భావించాలని సూచించారు. కాలనీలో ఉండే ప్రధాన సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు వాటిని పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు పౌరులు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు తమ దృష్టికి తీసుకువచ్చి చట్టబద్ధంగా పరిష్కరిం చుకోవాలని అన్నారు. ఎవరు అనవసరమైన గొడవలకు వెళ్లి ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# యాక్టరో ఫైట్ ఇన్ఫోటెక్ కార్యాలయాన్ని ప్రారంభించిన అహుడ చైర్మన్ టిసి వరుణ్

## అనంత యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలని సూచన



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కేంద్రంలోని డి మార్ట్ సమీపంలో నిర్వాహకులు పఠాన్ ఖాజా, బాబా, రాజా మొహిద్దీన్ లు ఏర్పాటుచేసిన యాక్టరో ఫైట్ ఇన్ఫోటెక్ కార్యాలయాన్ని శుక్రవారం అనంతపురం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ల్యాబ్ ట్యాబ్ ద్వారా స్వయంగా వెబ్ సైట్ ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా టి సి వరుణ్ మాట్లాడుతూ.. మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఇన్ఫోటెక్ కార్యాలయాలను అనంతపురంలో స్థాపించడం హర్షణీయమంటూ నిర్వాహకులను అభినందించారు. అనంత జిల్లా యువత ఎంతో సమర్థవంతమైనదని, వారికి సాఫ్ట్ స్కిల్స్ లో మరిన్ని మెలుకువలు నేర్పించగలిగితే అత్యద్భుతమైన ఉపాధి అవకాశాలను వారు అందిపుచ్చుకుంటారన్నారు. ఆ దిశగా యాక్టరో ఫైట్ ఇన్ఫోటెక్ సంస్థ నిర్వాహకులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ లు సాకే పవన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్, నాయకులు చైతన్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దశలవారీగా నియంత్రికలు అందజేస్తాం..

## – సూర్య ఘర్ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలి – విద్యుత్ శాఖ ఎస్సీ సంపత్ కుమార్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని 32 మండలాల పరిధిలో దరఖాస్తులు చేసుకున్న రైతులందరికీ దశలవారీగా విద్యుత్ నియంత్రికలు అందజేస్తామని అందజేస్తామని శ్రీ సత్య సాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ సంపత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 6000 మందికి పైగా రైతులు నూతన విద్యుత్తు నియంత్రికల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, రైతులు చేసుకున్న దరఖాస్తుల విషయాన్ని రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటి మంజూరుకు కృషి చేస్తామన్నారు. సీనియారిటీ ప్రకారం రైతులందరికీ నియంత్రికలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని 32 మండలాల పరిధిలో దరఖాస్తులు చేసుకున్న రైతులందరికీ నెల రోజుల లోపు పరికరాలు అందజేస్తామన్నారు. మున్సిపాలిటీలతో పాటు మండల కేంద్రాలలో ట్రాన్స్ఫార్మర్లు మరమ్మత్తులకు గురైన సందర్భంలో, ప్రజలకు ఇబ్బంది లేకుండా వెను వెంటనే ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసే విధంగా అదనపు ట్రాన్స్ఫార్మర్లు నిల్వ చేసుకోవాలని సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు సిద్ధంగా పెట్టుకోవాలని సిబ్బందిని తెలియజేయడం జరిగిందన్నారు. జిల్లాలో లోవోల్టేజ్ ఉన్న ప్రాంతాలలో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో 100 శాతం సబ్సిడీతో ఎస్సీ ఎస్టీలకు ఒక కిలో వాట్ కు సూర్యఘర్ పథకం ద్వారా సౌర విద్యుత్ పలకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని అన్ని గ్రామాలకు చెందినవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీసీ వర్గాల వారు సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం తోపాటు రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయల సబ్సిడీ అందజేయడం జరుగుతుందన్నారు. సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవడానికి మిగిలిన మొత్తానికి బ్యాంకర్లు రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు.

# ఎస్సీ ఎస్టీల సమస్యలు పరిష్కరించేదెప్పుడు?



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎస్సీ ,ఎస్టీలపై దాడులు, హత్యలు జరిగిన కూడా పట్టించుకునే వారు కరువయ్యారని జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చెరుకూరి గంగులయ్య, కదిరి డివిజన్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ లు వాపోయారు. ఎస్సీ ఎస్టీ ఫిర్యాదులపై చేసిన అట్రాసిటీ కేసులు పెడతారే తప్ప.. న్యాయం చేసింది లేదన్నారు. కదిరి రూరల్ మండలం జవకల గ్రామంలో దళిత యువకుడిని కొందరు కిరాతకంగా హత్య చేశారని, అన్నారు. నిందితులను అరెస్టు చేశారని కానీ కుటుంబానికి ఎలాంటి సహాయం చేయ లేదని వాపోయారు. తండ్రి వయసు 85 సంవత్సరాలు ఉంటుందని, కుమారుడు మృతి చెందడంతో ఆ తండ్రి అవస్థలు వర్ణనాతీతం గా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ కుటుంబాన్ని ఆగిపోవడంతో పాటు ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులను జిల్లా పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ధర్మవరం ఐసీడీఎస్‌లో అవినీతి తిమింగలం..

మొదటి పేజీ తరువాయి

పలుకుబడితో దొంగ సర్టిఫికెట్లు సృష్టించి ఏకంగా పదోన్నతి పొందినట్లు తెలుస్తోంది. అందుకుగాను దాదాపు 5 లక్షలు వరకు ముడుపులు అందినట్లు విశ్వానీయ సమాచారం. ఎక్కడైనా ఖాళీ పోస్టు ఉండి నోటిఫికేషన్ ఇచ్చినా అమ్యమ్యా ఇవ్వకపోతే ఏవో కుంటి సాకులు చెబుతూ భర్తీని నిలిపేసే పరిస్థితి అక్కడ నెలకొంటోంది.

–మల్లేనిపల్లి గ్రామంలో మూడుసార్లు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన ఇక్కడ మాత్రం అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడంలో మేడంకి కనిపించినట్టు తెలుస్తోంది. ఆ గ్రామంలో పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఎవరు మామూలు ఇవ్వటానికి ససేమిరా అనడంతో ఇప్పటికీ ఆ పోస్టు ఖాళీ గానే ఉంది.

–మేడం అడిగినంత ఇస్తే అవి కోర్టులో ఉన్న ప్రమోషన్ల పైలు కదులుతుంది. అన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు సదరు మహిళ డబ్బులు ఇచ్చుకునే శక్తి సామర్థ్యాలు లేక ఇప్పటికి ప్రమోషన్ అందుకోలేని దీనస్థితిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

–ఓ అంగన్వాడీ కేంద్రంలో ఆయా కు అంగన్వాడీ టీచర్ గా ప్రమోషన్ ఇవ్వకపోవడం తో కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడింది.

–రాంనగర్ లో ఓ అంగన్వాడి టీచర్ రాజీనామా చేయగా ఆమెను కొన్ని నెలలపాటు హాజరు చూపించి జీతం నొక్కేసినట్లు తెలుస్తోంది. ఇందులో టీచర్ తో పాటు ఆమె కూడా సగం సగం తీసుకున్నట్లు ఆశాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది.

–ఈ ఏడాది ఇచ్చిన నోటిఫికేషన్ లో ఇంటర్వ్యూలు నిర్వహించి టీచర్లు, హెల్పర్లకు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. అయితే కొత్తగా చేరిన సదరు ఆయాలు, టీచర్లు మామూలు ఇవ్వడానికి ఇప్పటికీ వారు జీతం అందుకోలేని పరిస్థితి కూడా ఇక్కడ చూపబడింది. దానితో మేము ముట్ట చెప్పిందే మేమెందుకు సహకరించాలని భీష్మించినట్లు చూపుతోంది. –సహాయకురాలికి ప్రమోషన్ దక్కాలంటే ఐసిడిఎస్ లోని కొందరు లీడర్ల రంగ ప్రవేశం చేసి మేడంకు సహాయకురాలికి మధ్యవర్తిగా ఉంటూ భారీ స్థాయిలో డబ్బులు గుంజుతున్నట్లు ఆ శాఖ ద్వారా నే గుసగుసలు విన్పిస్తున్నాయి. మామూలు ఇచ్చి మేడంను సంతోషం పెట్టకపోతే ఎన్నాళ్లయిన అదే పోస్టులో ఉండిపోవాల్సి వస్తుందని భయాందోళనకు గురైన కొందరు అప్పోసప్పో చేసి అడిగినంత ఇచ్చి ప్రమోషన్ దక్కించుకోగా కొందరు మామూలు ఇవ్వలేక పోస్టుతోనే సరిపెట్టుకునే వారి పరిస్థితి ఇక్కడ ఏర్పడుతోంది. యూనియన్లోని ఇద్దరు నాయకురాళ్ళు ఏమి చెబితే అదే విధంగా మారింది.

## పోషణ్ బి పదైబి కార్యక్రమంలో భారీ అవినీతి

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల బలోపేతం తో పాటు అక్కడ సృజనాత్మకతను వెలికి తీయడం కోసం పోషణంటే పదైబీ ప్రవేశపెట్టింది. ఇద్దరు సూపర్వైజర్లతో పాటు సిడిపిఓ హోదాలో ప్రత్యేక ట్రైనింగ్ పొందిన అక్కడ తీసుకున్న మెలుకువలు స్థానికంగా టీచర్లు, ఆయాలకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇటీవల మూడు రోజులపాటు ట్రైనింగ్ పేరుతో కార్యక్రమాలు జరిగాయి. 250 మందికి ఈ ట్రైనింగ్ ఇచ్చినట్లు రికార్డులో చూపించారు. ఇందులో రూ.లక్షల్లో అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఒక్కరోజు భోజనానికి ఒక్కరోజుకి ఒక్కక్కరి కి రూ 300 చెప్పున అలా రోజుకి 250 మందికి 75 వేల రూపాయలు కానుండగా మూడు రోజుల్లో కలిపి 225 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించింది. ట్రైనింగ్ మెటీరియల్స్ కింద (బ్యాగు, పెన్ను, రైటింగ్ ప్యాడ్) 25వేల రూపాయలు అంగన్వాడి వర్కర్లకు ఒక్కొక్కరికి 150 రూపాయలు ప్రతి కేంద్రంలోనూ బ్యానర్ ఏర్పాటుకు 80 రూపాయలు చొప్పున కేటాయించారు. ఈ లెక్కన బ్యానర్లకు 20వేల రూపాయలు ప్రభుత్వం అందించింది. అయితే ఇక్కడ టీఏ, డి ఎ, మాత్రం సక్రమంగా అందజేయగా మిగిలిన అన్నిటిలోనూ భారీగా అవినీతి అక్రమాలకు సంబంధించిన దృశ్యాలు. ఒక్క బ్యానర్ ఏర్పాటు చేసి ఆ బ్యానర్ అన్ని కేంద్రాలలో తిప్పుతూ ప్రభుత్వాన్ని మోసగించారనే ఆరోపణలు ఉన్నాయి. భోజనాల్లో కూడా నాసిరకం భోజనాలు ఏర్పాటు చేసి లక్షల్లో కాజేసి కిట్ల కింద ఒక్కొక్కరికి 100 రూపాయలు కేటాయించగా అందులో కూడా ఒక్కొక్కరికి 50 రూపాయలు లోపే వస్తువులను అందజేసి మిగిలిన సొమ్ము దోచేసినట్లు ఆ శాఖలోని ఆరోపణలు భగ్గుమంటున్నాయి. ఆ ట్రైనింగ్ కూడా ఆ మేడం దరిదాపుల్లోకి రాకపోగా ఆ సూపర్వైజర్లతోనే మూడు రోజుల కార్యక్రమాన్ని ముగించినట్లు ఆరోపణలు వచ్చాయి.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

## – డిఎంఅండ్ హెచ్ఓ డా.ఈబి దేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం అనంతపురం నగరము హౌసింగ్ బోర్డు లోని అభయాంజనేయ దేవాలయం ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి యం హెచ్ ఓ,హౌసింగ్ పిడి శైలజ,ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, డా లాల్యా నాయక్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ , డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ ,వైద్య మరియు హౌసింగ్ శాఖల అధికారులు, పతాంజలి సంస్థ రవి కుమార్ , వారి సిబ్బంది, వివేకానంద సంస్థ రాజశేఖర్ రెడ్డి , బ్రహ్మకుమారీ శారద ,హౌసింగ్ బోర్డు ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## పాల్గొన నున్న మంత్రి పయ్యావుల కేశవ



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం గొట్టు కూరు గ్రామం లో నేడు ఉదయం 09:00 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ పాల్గొననున్నారు.

# యోగాపై పుట్టపర్తిలో ముగ్గుల పోటీలు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: జూన్ 21న యోగా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అధికారులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పుట్టపర్తి పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో మెప్మా అధికారుల ఆధ్వర్యంలో మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. యోగ కార్యక్రమానికి సంబంధించిన ముగ్గుల పోటీలలో పట్టణానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు వేసిన యోగ ముగ్గులను పుట్టపర్తి ఆర్డీవో సువర్ణతో మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ చూపిన వారికి యోగా దినోత్సవం సన్మానించనున్నారు.

# రైతు సేవా కేంద్రాలకు విత్తన వేరుశనగ

అమరాపురం మేజర్ న్యూస్ మే 30: మండలంలోని బసవనపల్లి, ఆలదపల్లి, అగ్రహారం గ్రామాల రైతు సేవా కేంద్రాలకు విత్తన వేరుశనగ రావడం జరిగింది. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలకు ముందస్తుగా వేరుశనగ స్టాకు నిలువ ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. వచ్చే నెల 5 నుంచి విత్తన వేరుశనగ పంపిణీ చేయడం జరుగుతుందని, కచ్చితంగా వేసే రైతులు రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసి డబ్బు కట్టి, తీసుకోవాలని తెలియజేశారు. ఒక సంచి ధర 1674 /-రూపాయలు ఉండగా మూడు సంచుల ధర 5022/- రూపాయలు గా ఉంటుందని. మండలానికి రెండు వేల క్వింటాళ్లు రావాల్సి ఉండగా ఇప్పటివరకు 400 క్వింటాళ్లు మాత్రమే రావడం జరిగిందని మిగిలినవి త్వరలోనే అన్ని రైతు సేవ కేంద్రాలకు వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కె నరసింహమూర్తి, మంజు తారక్, వి ఎస్ఎం మహాలక్ష్మి, పీఈఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ లబ్ధిదారులకు సక్రమంగా అందజేయండి!!

## – లబ్ధిదారుల పట్ల రేషన్ డీలర్లు గౌరవంగా వ్యవహరించాలి

## – సమయ పాలన తప్పకుండా పాటించండి

## – బుక్కరాయసముద్రం డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు

సింగనమల , మేజర్ న్యూస్: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గాంధీనగర్ లో నూతన డీలర్లకు డిప్యూటీ ఎమ్మార్వో నాగరాజు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ లబ్ధిదారులకు సక్రమంగా అందించాలి అని రేషన్ షాప్ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు అనంతరం మధ్యాహ్నం మూడు గంటలను రాత్రి 8 గంటల వరకు రేషన్ షాప్ సమయాన్ని తెలియజేశారు.ఎవరైనా డీలర్లు నిర్లక్ష్యం వహిస్తే వారిపైన కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ ఎమ్మార్వో నాగరాజు హెచ్చరించారు. అనంతరం రేషన్ షాపులను జియో ట్యాగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాయక్ రెవెన్యూ, డీలర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

## – వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌పై రైతులకు అవగాహన



నల్లమాడ, మేజర్ న్యూస్ :రైతులు భూములకు సంబంధించి భూసార పరీక్షలు చేయించుకుంటే వాటి వల్ల పంటల సాగులో అధిక దిగుబడులు సాధించడానికి వీలవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపల్లి, నల్లమాడ గ్రామాల పరిధిలో రైతు సేవా కేంద్రాలలో మండల రైతులకు ఖరీఫ్ సాగు సన్నద్ధ తపై ప్రవేశపెట్టిన వికసి సంకల్ప యోజన కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ సారథ్యం లో అనుబంధ శాఖల శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారి హాజరయ్యారు. డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ పంటల శాఖలో పాటించాల్సిన మెలకువలు పంట కావచ్చు చీడపీడల నివారణ మార్గాలు గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ భూసార పరీక్షలు, ప్రయోజనాలు, మట్టి నమూనా పరీక్ష విధానం, సంరక్షణ, ఎరువుల వాడకం, యాజమాన్య పద్ధతులు అలాగే ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో అమలవుతున్న పథకాల గురించి విపులంగా వివరించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు పంటల వారీగా సంఘాలుగా ఏర్పడి మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. పండ్ల తోటలు, అంతర పంటలు సాగు, భూసారాన్ని పెంచే పంటలు వేసుకుంటే భూమి సారవంతంగా ఉంటాయని తెలియజేశారు. అదే విధంగా పంట సాగుకు పెట్టుబడులు తగ్గించుకొని పంటల సాగు చేయాలని, వాటిలో ఆముదం, ఉద్యానవన పంటలు మంచిగా సాగు చేసుకోవచ్చున్నారు. జిల్లా డిఆర్సి ఏ డి ఏ సనావుల్లా మాట్లాడుతూ రైతులు పంట పొలాల్లో చీడపీడల నివారణ చర్యలు ఎరువులు వాడకం గురించి తెలియజే శారు. కదిరి సత్యనారాయణ మాట్లాడుతూ తొలకరి వర్షాలకు కురుస్తున్నాయని రైతులు పొలాలను పంటలు సాగుకు సిద్ధం చేసుకోవాలని, విత్తన ఎంపికలో రైతులు నాణ్యత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ లక్ష్మీ కళ్యాణి, డాక్టర్ దినేష్, డాక్టర్ మాధవి తో పాటు మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్, వ్యవసాయ విస్తరణాధికారి వెంకట రంగాచారి, సెరికల్చర్ అధికారులు, వెటర్నరీ, అగ్రికల్చర్, ఎంపీఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌చట్టం ఎవరికి చుట్టం?

## – పుస్తకాన్ని ఆవిష్కరించిన నగర మేయర్

## –ముస్లిం పర్సనల్ లా బోర్డ్ నేతృత్వంలో ముస్లింలకు అవగాహన కల్పించడమే లక్ష్యం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఆదర్శనగర్ లో ఉన్న బియబాని మసీదులో వక్ఫ్ చట్టం ఎవరికి చుట్టం అనే ప్రత్యేకమైన పుస్తకాన్ని నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ రాష్ట్ర కన్వీనర్ మొహమ్మద్ రఫీక్ చేతుల మీదుగా శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ద్వారా కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించేందుకు దీనిని ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ పుస్తకాన్ని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ రాష్ట్ర కన్వీనర్ మొహమ్మద్ రఫీక్ ప్రత్యేకంగా లిఖించారని తెలిపారు. జిల్లాతో పాటుగా రాష్ట్రంలోని ప్రతి ముస్లిం కుటుంబానికి ఈ నూతన చట్టం ద్వారా కలిగే అనర్థాల గురించి నష్టాల గురించి వివరించడమే ప్రధాన లక్ష్యంగా దీనిని రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి కుటుంబాన్ని చైతన్యం పరచాలని ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి ముస్లిం గడపకు చేర్చేందుకు జిల్లాలోని యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో దీనిపై ప్రత్యేక చొరవ తో అందరికీ చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ద్వారా కలిగే అనర్థాలపై ముస్లింలను ఐక్యంగా చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభించనున్నట్లు యూజేఏసీ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, హాఫీజ్ వలివుల్లా, జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులు ఎండి రఫీ, నగర అధ్యక్షులు నవాజ్, ఎంపీజే డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ సులేమాన్, జమాతే ఇస్లామి హింద్ స్టేట్ సెక్రెటరీ యాసర్ అహ్మద్, ఖిద్మత్ సొసైటీ డైరెక్టర్ అనీసురెహమాన్, యూజెఏసీ నాయకులు తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం

## – కిసాన్ మోర్చా అధ్యక్షుడు కుమార స్వామి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ముదిగుబ్బ– పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా అత్యంత విలువైన భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి హామీ ఇచ్చారు. కదిరి లో జరుగుతున్న జిల్లా కిసాన్ మోర్చా విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన కుమార స్వామి దృష్టికి బాధిత రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యల ను తీసుకొని రాగా స్పందించిన ఆయన క్షేత్రస్థాయిలో జరుగుతున్న రహదారి పనులు, రైతులు కోల్పోతున్న భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు సమస్యలను, కష్టాలను, నష్టాలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ రైతాంగానికి జీవనోపాధి అయిన భూములను కోల్పోతున్న రైతుల భవిష్యత్ అవసరాలు గుర్తించి, వారి భవిష్యత్తుకు భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. గత వైకాపా ప్రభుత్వం నామాత్ర పరిహారం ప్రకటించిందని, ప్రస్తుతం పరిహారాన్ని పెంచకపోవడం వలన రైతులు నష్టపోతున్నారని, ప్రస్తుత మార్కెట్ ధరల మేరకు భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించడానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల్ ప్రకాష్ నాయుడు, జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, జోనల్ సెక్రటరీ శరత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉత్తమ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సుదర్శన్, రైతులు హనుమంతు, సనత్ కుమార్, విశ్వనాథ్, నరేష్, రాజేంద్ర, జై చంద్ర, నారాయణ స్వామి, వెంకటేష్ నాయక్, మహిళా రైతులు షాను, లక్ష్మీదేవి, నరసమ్మ, సుజాత పాల్గొన్నారు.

# వార్డు సమస్యలపై మంత్రి ప్రత్యేక దృష్టి

**-మంత్రి నియోజకవర్గ ఇంచార్జి హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** వార్డుల్లో నెలకొన్న సమస్యలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి కార్యాలయ ఇన్చార్జి కాగ్గోళ్ళ హరీష్ బాబు పేర్కొన్నారు. పట్టణంలోని 38వ వార్డు, 39వ వార్డు తారకరామపురం ప్రాంతాల్లో తలెత్తుతున్న ప్రజా సమస్యలపై మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు చొరవగా స్పందించారు. గురువారం ఉదయం, ఈ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎన్డీయే కార్యాలయాన్ని సందర్శించి తమ భౌతిక సమస్యలను ఆరోగ్యశాఖ మంత్రి నాయకత్వానికి తెలియజేశారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న లోపాలు, పాడైన రహదారులు, నిరంతర విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలను వారు ప్రస్తావించారు. ప్రజల వినతులను స్వీకరించిన హరీష్ బాబు , శుక్రవారం ఉదయం స్వయంగా 38వ వార్డు, 39వ వార్డు మరియు తారకరామపురం ప్రాంతాలకు వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం హరీష్ బాబు సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ వంటి అంశాల్లో త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకునేలా చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకుంటామని, ధర్మవరం పట్టణాభివృద్ధిలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఇలాంటి సమస్యలపై ప్రజలు భయపడకుండా ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. ప్రజల అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలే మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, జూటూరు వెంకటేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లపై పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జూన్ 10వ తేదీన కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే యోగా ఆంధ్ర కార్య క్రమాన్ని ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా జాయిం ట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. అనంతరం వారు పలు సూచనలను ఆర్డిఓకు సూచించారు. క్రీడా మైదానం శుభ్రత, అన్ని వసతులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ఆర్డీవో మహేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భర్త మృతితో భార్య ఆకస్మిక మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నాగుల బావి వీధికి చెందిన వీణ (48) తన భర్త మృతి చెందిన తర్వాత అతని జ్ఞాపకాలు వీణను మరింత బాధకు గురి చేశాయి. దీంతో ఈ నెల 24వ తేదీన తన భర్త వర్ధంతి రోజున అతని జ్ఞాపకాలు రావడంతో అధికంగా బాధపడుతూ, తీవ్రంగా టెన్షన్కు గురి కావడంతో, నిద్ర రాకపోవడంతో నిద్రలేమితో బాధపడుతూ ఆ రోజు రాత్రి నిద్రమాత్రలు అధికంగా మింగింది. నిద్ర మాత్రలు వలన అపస్మానిక స్థితిలో ఉన్న తన తల్లిని తమ్ముడైన సంతోష్ ధర్మవరం ఆసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 29వ తేదీ రాత్రి సమయంలో మృతి చెందింది. దీంతో చైతన్య స్వరూపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

## యోగాను దినచర్యగా అలవరుచుకోవాలి

**-షిరిడి సాయిబాబా ఆలయంలో యోగా పోటీలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఉదయాన్నే తప్పనిసరిగా ఒక గంట పాటు తమ శరీరాన్ని యోగ వైపు మళ్లించి, తమ జీవితంలో యోగాను దినచర్యగా అనుసరించాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, యోగ గురువు వెంకట్ తెలిపారు. శుక్రవారం స్థానిక షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో యోగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలు శాఖల ఉద్యోగులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు వెంకట్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని భాగస్వాములై అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 2025 మే 21 నుంచి 2025 జూన్ 21 తేదీ వరకు యోగ మాసోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు యోగ చేయడం వలన ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, దీంతో సంపూర్ణమైన ఆరోగ్యం కలిగి ఉంటామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 650/2 లో అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలి

**-జేసీని కలిసిన సీపీఐ, ప్లంబర్స్... ఎలక్ట్రీషన్స్.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని 650-2 సర్వేనెం బరులో అవినీతి అక్రమాలపై విచారించి దొంగపట్టాలను రద్దుచేసి అర్హులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిముసుగుమధు, ప్లంబం అసోషియేషన్ నాయకులు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం జాయిం ట్ కలెక్టర్ అభిషేక కుమార్ మార్కెట్ భద్రపరచిన ఈవీఎం, వీవీప్యాట్లను పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ, ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు అక్కడికి వెళ్లి 650 /2లో సమస్యను విన్నవించారు. అనంతరం జెసి ఆదేశాల మేరకు తహసిల్దార్ సిపిఐ, ప్లంబర్ అసోసియేషన్ నాయకులను పిలిచి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవికుమార్, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, ప్లంబర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి అంజనేయులు, తాజుద్దీన్, మసూద్, రామకృష్ణ, రామసుబ్బయ్య, వేణుగోపాల్, నాగేంద్ర, చిన్న, మహిళా నాయకురాళ్లు లింగమ్మ, ఈరమ్మలు పాల్గొన్నారు.

## బలిజ కళ్యాణ మండపం నూతన కమిటీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బుగ్గ పెద్ద పెద్దన్న రోశమ్మ బలిజ కళ్యాణ మండపంలో నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులుగా జరి సుబ్రహ్మణ్యం, సభ్యులుగా ఎంబా లింగన్న, ఏరే శ్రీనివాసులు, గాండ్ల మహేష్, సాగా సురేష్, అంబారపు శ్రీనివాసులు, సోలిగాళ్ళ చిన్న వెంకటేశులు, సంకు పవన్ కుమార్, కొండమీద రాయుడులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ వారు మాట్లాడుతూ బలిజ కళ్యాణ మండపం అభివృద్ధికి తాము కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు చలపతి, సత్రశాల అశ్వత్ నారాయణ, పాకాల అశ్వత నారాయణ, రుద్రా రవి, పుట్లూరు నరసింహులు, రవి, శ్రీనివాస్, కుమ్మర సుబ్రహ్మణ్యం, గుద్దిటి మురళి, గుద్దిటి అరవిందబాబు, లక్ష్మీనారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉర్దూ డియస్సి మెటీరియల్ ఉచిత పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఉచిత ఉర్దూ డీఎస్సీ మెటీరియల్ పంపిణి ఆంధ్రప్రదేశ్ మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సిఇ డి ఎం తయారుచేసిన ఉచిత ఉర్దూ డిఎస్సీ మెటీరియల్ ను స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఐన ఫైరోజు అహమ్మద్ ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉర్దూ డీఎస్సీ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైరో జ్ అహ్మద్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉర్దూ టీచర్లుగా రావాలని ఈ ఉచిత మెటీరియల్ సద్వినియెగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సిఇ డి ఎం డైరెక్టర్ కు అందరు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ పాఠశాలల జనరల్ సెక్రెటరీ అయిన గౌస్ బాషా, టీచర్ హిదయతుల్లా తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్‌కి రూ.5,00,116 విరాళం

**-దాతలను సన్మానించిన డాక్టర్ బి దేవి రాజ్ స్వామి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి శ్రీ మారెమ్మ దేవాలయం శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథ పిల్లల కోసం అమ్మ అనాథ శరణాలయం నూతనంగా నిర్మిస్తున్నారు. అందు లో భాగంగా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన రిటైర్డ్ లైన్మెన్ రామ్మోహన్ రెడ్డి నాగమల్లేశ్వరి నవీన్ రెడ్డిలు అనాథ శరణా లయం కోసం కీర్తిశేషులు గుజ్జుల పోలీస్ అంకిరెడ్డి మునెమ్మ, కుడుముల ముని రెడ్డి సుబ్బ మ్మ వారి జ్ఞాపకార్థం శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ దేవి రాజు స్వామి చేతుల మీదుగా రూ.5,00,116లక్షలు విరాళం అందజేశారు. అనంతరం దాతలు రామ్మోహన్ రెడ్డి నాగమల్లేశ్వరి నవీన్ రెడ్డి లకు శ్రీ మారెమ్మ దేవి ఆలయం తరఫున డాక్టర్ బి దేవిరాజు స్వామి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. భక్తులకు రామ్మోహన్ రెడ్డి, నాగమల్లేశ్వరి, నవీన్ రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గొల్లరహట్టి గ్రామం నందు వివాహ మహోత్సవ శుభకార్యానికి అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్థానిక నాయకులతో కలిసి వధూవరులు ఐశ్వర్య వెడ్స్ శ్రీధర్ లను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, పంచాయతీ మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, టీచర్ రఘునాథ్, మాజీ టెంపుల్ చైర్మన్ జగన్నాథ్, టిఎన్టియుసి అధ్యక్షులు రామచంద్ర యాదవ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, మడకశిర రవికుమార్, సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కర్రేగౌడ్, కేంకేర తిప్పే స్వామి, శివన్న, గుణహళ్లి శ్రీరామ్, ఉమేష్, దయానంద్, కోరేవ్ పాతేగౌడ్, చిత్తప్ప, రమేష్, మాజీ కన్వీనర్ గోవిందరాజు, డీలర్ గౌడప్ప, మాజీ బూత్ ఇంచార్జ్ శ్రీనివాస్, యాదవ్ గొల్లర హట్టి యువకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పబ్లిక్ పార్క్ అన్యాక్రాంతం కాకుండా చూడండి

**-మున్సిపల్ కమిషనర్‌కు వినతి**

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని రేగాటిపల్లికి వెళ్లే రోడ్డు పక్కన గల 551-1సీ సర్వేనెంబరులో ఉన్న పబ్లిక్ పార్క్ ను కొందరు ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఆ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు అక్కడున్న ప్లాట్ల యజమానులు వీరనారాయణ, రాయపాటిశివలు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్‌కు విన్నవించారు. ఈ మేరకు వారు కమిషనరు శుక్రవారం కలిసి సమస్యను విన్నవించారు. సర్వేనెంబరు 551-1 సీలో 9.09 ఎకరాలు డైరెక్టర్ ఆఫ్ టౌన్ కాంట్రీ ప్లానింగ్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఆమోదించిన లే అవుట్‌లో ప్రైవేటుగా సెల్ డీడ్ మేరకు 110 ప్లాట్లను చేసి అందులో ప్రతి ప్లాటుకు కొనుగోలు మున్సిపల్ అధికారుల నుంచి ప్లాన్ ఏర్పాటు చేసి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే సదరు లేఔట్లో 91 సెంట్లు పబ్లిక్ పార్కు కోసం వదిలేశామన్నారు. ఇందులో కొందరు ఆ భూమిని ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు చేస్తున్నారని వీరిపై విచారించి పబ్లిక్ పార్క్ అన్యాక్రాతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ నెల 29 న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరాడు. దీంతో అతనికి అత్యవసర వైద్య విభాగంలో చికిత్సలు అందించిన కీచక పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధా రించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని మార్చురీ లో భద్రపరిచారు.

## యోగాతో ఆరోగ్యం పదిలం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్రతిరోజు యోగాను చేయడం అలవాటు చేసుకోవడం వలన ఆరోగ్యం పదిలంగా, సంపూర్ణంగా, ఉంటుందని డిప్యూటీ తహసీల్దార్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యోగ ఉత్సవాల్లో భాగంగా ఆయన పాల్గొన్నారు. రెవెన్యూ, మండల ప్రజా పరిషత్, పాఠశాల సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. డీటీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలపై సతమతమవుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ జీవన శైలి ఆరోగ్యంగాను, ముందుకు సాగేందుకు యోగ ఒక సంజీవిని ప్రతిరోజు యోగాకు కొద్ది సమయం కేటాయించి ఆసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు అన్ని రకాల పనులు సజావుగా ముందుకు సాగుతాయని, యోగ మాసాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సర్వేయర్ హరీష్, వీఆర్ఏలు వెంకటరమణ, రవి పతి తదితరులు పాల్గొన్నారు.

## ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహం



పరిగి మేజర్ న్యూస్: కోడిగెనహళ్లిలో ప్రజలకు యోగాపై అవగాహన కల్పిస్తూ ఎంపీడీవో రెడ్డప్ప ర్యాలీ నిర్వహించారు. సేవమందిర్ నుంచి కోడిగెనహళ్లి వరకు శుక్రవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. యోగా0ధ్రకార్యక్రమంలో 200మంది పాల్గొన్నారు. ఈ మహా శిబీరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కోడిగెనహళ్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి అరుణ సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 21నుంచి పలు కార్యక్రమాలు అధికారులు చేపడుతున్నారు అందులో భాగంగా ప్రతి రోజు యోగా చేద్దాం - ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ని నిర్మిద్దాం అనే నినాదంతో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ స్మారక క్రికెట్ పోటీలు



కదిరి, మేజర్ న్యూస్:ఆర్డీటీ, జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కదిరి డిగ్రీ కళాశాల మైదానం నందు వేసవి క్రికెట్ ఈ శిక్షణ క్రీడాకారులకు " వీర జవాన్ మురళి నాయక్ స్మారక క్రికెట్ పోటీలు " ప్రారంభం అయ్యాయి. మొదటి మ్యాచ్ లో కదిరి వారియర్స్ జట్టు కదిరి సూపర్ కింగ్స్ జట్టు పై విజయం సాధించారు. వారియర్స్ సారథి అర్ధ సెంచరీ ( 53) చేయగా గోవర్ధన్ 5 వికెట్లతో రాణించారు. మరో మ్యాచ్ కదిరి లిటిల్ స్టార్స్, నైట్ రైడర్స్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక ఇన్నింగ్స్ మాత్రమే సాధ్యమైంది. ఈ కార్యక్రమంలో కదిరి మండల క్రికెట్ సంఘం సభ్యులు ఎల్లప్ప, ముబారక్, తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు రేవంత్, సాయి, పాల్గొని అమర జవాన్ కి శ్రద్ధాంజలి ఘటించారు.

## టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆంజనేయులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని ఇనగులూరు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా రామిరెడ్డిపల్లికు చెందిన మంక ముతక ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర పేర్కొ న్నారు. ఉపాధ్యక్షులుగా సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా గోపాల్, కోశాధికారిగా ప్రభాకర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా లక్ష్మీపతి, ఆంజనేయులు, భాస్కర్, శ్రీరాములు, తిరుపాల్ నాయక్, మల్లికార్జున లను ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ మాట్లాడుతూ తమ ఎంపిక కు సహకరించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బురదమయమైన రోడ్లపై వరినాట్లు

రొళ్ల మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా రొళ్ల మండల పరిధిలో గల మల్లీనమడుగు ప్రధాన రహదారి గుంతల పడి అందులో బురద నీరు నిండిపోవడంతో గ్రామస్తులు వాహన దారులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు. అనంతరం మల్లీన మడుగు గ్రామస్తులు బురద మయమైన రోడ్డుపై శుక్రవారం రోజు వరినాట్లు వేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యం కల్పించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరారు.



# డిఎంహెచ్ఓను సన్మానించిన ఐఎంఏ వైద్యులు

కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ( డియం అండ్ హెచ్ ఓ) పై రోజా బేగం ను కదిరి ఐఎంఏ, ప్రైవేట్ డాక్టర్లు పూలమాలలు వేసి దృశ్యాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. సత్యసాయి జిల్లాలో జనన ధ్రువీకరణ సరైన పద్ధతిలో ఎలా నిర్వహించాలి, మగ, ఆడ చిన్నారుల సంఖ్య పై అవగాహన కల్పించారు. అలాగే అనధికారికంగా అబార్షన్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కదిరి పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా క్లినిక్ లు నిర్వహిస్తే తప్పకుండా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభమవుతుందని సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెంది అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలని డీఎంహెచ్వో సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ నాగేంద్ర నాయక్,



డెమో బాబా ఫక్రుద్దీన్, కదిరి ఆస్పత్రి సూపరిడెంట్ హుస్సేన్ , వైద్యులు శంకరయ్య, విద్యా సాగర్, చంద్రశేఖర్ రెడ్డి, సి వి మదన్ కుమార్, డాక్టర్ సతీష్, భాస్కర్ నాయక్, అశోక్ కుమార్ రెడ్డి, మారుతి ప్రసాద్, విజయ్, ముస్తఫా, తన్వీర్, ప్రమీల, అపర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అవార్డు ఎమ్మెల్యే బాలకృష్ణకు దక్కడం సంతోషదాయకం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా సినీ రంగంలో అవార్డులు ప్రకటించడం ఆ అవార్డులు కూడా ఎన్టీఆర్ సినీ అవార్డుల పేరట ఇవ్వడం చాలా సంతోషదాయక మని నందమూరి నటన రాజకీయ వారసుడు అందాల నటుడు యువరత్న నటసింహం పద్మభూషణ్ బాలయ్య బాబుకు అవార్డు దక్కడం అందరికీ ఆనందోత్సాహమని మున్సిపల్ చైర్ పర్సన్ డి రమేష్ కుమార్ నియోజవర్గ సమన్వయకర్త శ్రీనివాస రావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తదితరులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినీ అవార్డులు ప్రకటించి ఎన్టీఆర్ సిని అవార్డును నందమూరి బాలకృష్ణ పేరు ప్రకటించడం పట్ల హిందూపురం నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ పేరిట అవార్డులు ప్రకటించడం ఎన్టీఆర్ ఇచ్చిన తగిన గుర్తింపు అని పేర్కొన్నారు. తెలుగు వారికోసం తెలుగు భాష కోసం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అన్న చేసిన కృషి అజరామమని తెలియజేశారు అలాగే తన అద్భుతమైన నటన విన్యాసంతో పాటు తెలంగాణలోని హైదరాబాద్ కేంద్రంగా బసవతారకరామా క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా



వేలాది మంది రోగులను ఆదుకుంటున్న బాలయ్య బాబు సేవలకు తెలుగు ప్రేక్షకులు నానమాలలో బాలయ్య బాబు కి ఉన్న అభిమానం ఆయన అద్భుత నటన విన్యాసంతో అనే శాఖ సందేశాత్మక చిత్రాలు అందిస్తున్న తరుణంలో లక్షలాదిమంది అభిమానుల పొందుతున్నారని నిన్ను గుర్తించి ఆ అవార్డును బాలయ్య బాబుకి ఇవ్వడం సరైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరి సతీష్ కుమార్, ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, రాష్ట్ర ఎస్సీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నాయకులు భాస్కర్, అమర్నాథ్, మీడియా ప్రతినిధి చంద్రమోహన్ యాదవ్, డైమండ్ బాబా, రాము, నారాయణ స్వామి, శ్రీనివాసులు, డైమండ్ బాబా, కౌన్సిలర్లు రాఘవేంద్ర, అయూబ్, మల్లికార్జున గిరీష్ కుమార్, దుర్గా నవీన్, యువత నాయకులు భార్గవ్, ఆమీన్, శేఖర్, భాష ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన యూనిఫాం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే యూనిఫాం వస్త్రాలు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయానికి చేరాయని ఎంఈఓ రమణప్ప తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక స్థాయి నుండి ప్రాథమికోన్నత స్థాయి వరకు విద్యనభ్యసిస్తున్న 3740 మంది విద్యార్థులకు సంబంధించిన యూనిఫాం వస్త్రాలు, 340 డిక్షనరీలు తమ కార్యాలయాన్ని చేరినట్లు ఎంఈఓ రమణప్ప తెలిపారు. పాఠశాల ప్రారంభం నాడు విద్యార్థులకు ఏకరూప వస్త్రాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## విద్యుత్ దీపాలు ఏర్పాటు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతీ లో గల గ్రామాల్లో వీధి లైట్లు లేక రాత్రిపూట విష పురుగులు సంచరించడం తో సమస్య పరిష్కరించాలని సర్పంచ్ సమీవుల్లా దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన సకాలంలో స్పందిస్తూ వీధిలైట్లు ఏర్పాటుకు కృషి చేశారు. సర్పంచ్ నే దగ్గరుండి , వర్షం కురుస్తున్న లెక్క చేయకుండా వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సర్పంచ్ సమివుల్లా కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఆర్డీటీపై ఆంక్షలు తొలగించాలి

### - సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



మడకశిర మేజర్ న్యూస్ : కరువు సీమ ఉమ్మడి అనంతపురం జిల్లాలలో ఉన్న బడుగు బలహీన వర్గ ప్రజలను ఆదుకున్న ఆర్డిటి సంస్థ పై ఆంక్షలు తొలగించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలో 4లక్షల 50 వేలు పైగా కుటుంబాలకు విద్య, వైద్య, వ్యవసాయం, అనేకమైనటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించి పేదలను ఆదుకున్నది ఆర్ డి టి సంస్థ మాత్రమే అన్నారు. ఆర్డీటీకి విదేశీ నిధులు అందకుండా విధించిన ఆక్షలను కేంద్ర ప్రభుత్వం తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్రం మంత్రి, అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్, పయ్యావుల కేశవ్. సవితమ్మ, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి కి లేఖ ల ద్వారా విన్నవించానన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



పెద్దవడుగూరు. మేజర్ న్యూస్ మండల పరిధిలోని వీరన్న పల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రవి అనే వ్యక్తిని పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకొని అతని నుండి తొమ్మిది మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్‌కు భూముల పరిశీలన

అగళి మేజర్ న్యూస్: మడకశిర నియోజకవర్గంలోని అగళి మండలంలో 5 వేల ఎకరాల్లో సోలార్ ప్లాంట్ కు బీడు భూములను పరిశీలించినట్లు తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు. ఈ నేపథ్యంలో పి బ్యాడిగెర పంచాయతీలో 60 ఎకరాలు, ఉల్లేకెర దేవరహళ్లి (హెచ్.డి. హళ్లి) పంచాయతీలో 2440 ఎకరాలు, ఇనగలూరు పంచాయతీలో 1000 ఎకరాలు, రావూడి పంచాయతీలో 1500ఎకరాలు, భూములను రెవెన్యూ అధికారులు గుర్తించడం జరిగింది. పై భూములో రైతుల వివరాలు, పట్టాదారులు, సాగు దారులు ఆ భూములపై ఏఏ పంటలు పండిస్తు న్నారు. బీడు భూములు ఎన్ని ఎకరాల్లో ఉందని, రెవెన్యూ మ్యాప్ ప్రకారం గుర్తించినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. సోలార్ ప్లాంట్ కు భూములు ఇవ్వడానికి సమ్మతించిన రైతులతో మాట్లాడుతూ భూ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో



సోలార్ ప్లాంట్ ఏర్పాటు అయితే యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే అగళి మండలం నుంచి దాదాపు 6000 మంది నిరుద్యోగ యువతీ యువకులు, తమ పిల్లలను తల్లిదండ్రుల వద్ద వదిలి బెంగళూరుకు వలస వెళ్లి వివిధ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నారు. రైతులు కూడా తమ భూముల వివరాలను రెవెన్యూ అధికారులకు అందిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే పీ. బ్యాడి గెర గ్రామం వరకు జాతీయ రహదారి ఉండటం, త్వరలో 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న శిరా ఎన్ హెచ్ 4 హైవేకు అనుసం ధానం చేస్తూ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. హెచ్‌డి హళ్లి పంచాయతీకి అంతర్జాతీయ విమానాశ్రయం కూడా సమీపంలో ఉండటం, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

రాష్ట్ర ప్రభుత్వం కూడా త్వరలో రత్నగిరి రిజర్వాయర్ నుంచి నీళ్ళు, విద్యుత్ సౌకర్యం,జాతీయ రహదారి తదితర అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంతోపాటు వివిధ రకాల రాయితీలు ఇస్తుండడం కూడా పారిశ్రామికవేత్తలు ఇటువైపు మొగ్గడానికి కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. భూముల పరిశీలనలో వీఆర్వోలు కుమారి,లావణ్య, నాగరాజు ప్రకాష్, నరసింహమూర్తి ఆర్. ఐ. చంద్రశేఖర్ సర్వేయర్లు కార్తీక్, జీవన్ పాల్గొన్నారు

### అహల్యా భాయ్ హోల్కర్ సామాజిక సేవలను

# యువత స్ఫూర్తిగా తీసుకోవాలి..

### - 300 జయంతోత్సవంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:లోకమాత పుణ్య శ్లోక అహల్యా భాయ్ హోల్కర్ 300 జయంతిని జాతీయ పార్టీ పిలుపుమేరకు శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహల్యా భాయ్ హోల్కర్ 1725 సంవత్సరంలో మహారాష్ట్రలో చౌండీ అనే గ్రామంలో మే 31 జన్మించిందని,తనకు 8 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు ఖండేల్ రావు హోల్కర్ తో వివాహం జరిగిందన్నారు.ఈ దేశంలో మహమ్మదీయులు అనేక దేవాలయాలను ధ్వంసం చేస్తే అహల్య భాయ్ సోమనాథ్ దేవాలయాన్ని, సుమారు రూ. 16 కోట్ల వ్యయంతో చార్ధామ్, సప్తపురాలు, 12 జ్యోతిర్లింగాలు ఆలయ నిర్మాణం చేసి, ఆలయాలలో వేద పండితులని నియమించిందన్నారు. దాదాపు 1000 దేవాదాయాలు పైగా పునర్నిర్మానించిం దన్నారు.వరకట్నానికి వ్యతిరేకంగా అనేక చట్టాలను




తీసుకొచ్చింది, మహిళలకు విద్య హక్కును ప్రసాదించింది, బిడ్డలేని వితంతువులకు ఆనాడు వారి ఆస్తిని ప్రభుత్వం జప్తు చేసేది ఆ విధానాన్ని వ్యతిరేకించి పూర్తిగా రూపుమాపింది, బిచ్చమెత్తడాన్ని వ్యతిరేకించి తన రాజ్యంలో బిచ్చగాళ్లు లేకుండా చేసిందనీ, వితంతువుల పిల్లలను దత్తపు తీసుకోందన్నారు.

ఇలాంటి మాతృమూర్తి జీవిత చరిత్ర మరుగున పడేలా గత ప్రభుత్వం చేశారని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక సామాజిక సేవ చేసిన వారి జీవితాలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు , మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి , చిరంజీవి రెడ్డి , అంకా రెడ్డి , ప్రతాప్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి రత్నమయ్య, లలిత్ కుమార్ , దేవి రెడ్డి లక్ష్మీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, తిమ్మారెడ్డి, జిల్లా నలమూరు నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయ కమిటీ సభ్యులకు గ్రామస్తుల మధ్య వివాదం?

హిందూపురం మేజర్ న్యూస్:- మున్సిపల్ పరిధిలోని నింకం పల్లి గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ కమిటీ సభ్యులకు గ్రామస్తుల మధ్య వివాదం నెలకొన్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈ సందర్భంగా నిబంధనల మేరకు కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రతి రెండు మూడు ఏళ్లకు నూతన పాలకవర్గం ఎన్నుకోవాల్సి ఉంటుంది. అయితే అందుకు భిన్నంగా ప్రస్తుత పాలకవర్గ సభ్యులు ఆలయ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ ఆడింది ఆట, పాడింది పాటగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మూకుమ్మడి గా ఆలయ పాలక వర్గాన్ని వ్యతిరేకిస్తూ నూతన కమిటీ ఏర్పాటు చేయడానికి గ్రామస్తుల సంతకాల సేకరిస్తున్నట్లు సమాచారం, ఏళ్ల తరబడి ఉన్న పాలకవర్గం ఆలయ అభివృద్ధి గూర్చి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్ష



నిర్ణయాలు తీసుకుంటూ ఆలయ అభివృద్ధి గాలికి వదిలేశారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి ఏడాది నిర్వహించే లక్ష్మీ నరసింహా స్వామి జయంతి వేడుకలు, వైకుంఠ ఏకాదశి వేడుకల తోపాటు ప్రధానమైన పండుగలలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.అందుకు దాతలు కూడా ముందుకువచ్చి వస్తువు రూపేనా,నగదు రూపంలో విరాళాలు అందిస్తుంటారు.అయితే ఇలాంటి వాటి గురించి ఏ ఒక్కరికి కూడా తెలుప కుండా పాలకవర్గం ముందుకెళ్తున్నట్లు ఆరోపణల వెలువడుతున్నాయి. ఆలయ అభివృద్ధి కోసం పాటుపడే పాలకవర్గం ఎంతో అవసరమని గ్రామస్తుల నిర్ణయించుకొని ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న ప్రస్తుత పాలకవర్గాన్ని రద్దుచేసి నూతన పాలక వర్గాన్ని ఎన్నుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సమాచారం. ఈ మేరకు రెండు మూడు రోజుల్లో గ్రామస్థలందరూ ఏకమై ఆలయ అభివృద్ధి కోసం గట్టి నిర్ణయం తీసుకునే విధంగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం .

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



## ఉండబండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 12,63,028

విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోనే పాల్తూరు గ్రామ సమీపాన ఉన్న ఉండబండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయం నందు శుక్రవారం ఆలయ కార్యనిర్వహణాధికారి కె విజయకుమార్, దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, పాల్తూరు గ్రామ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, పాల్తూరు ఎస్సై మురహరి బాబుల ఆధ్వర్యంలో గత 10నెలల నుండి భక్తాదులు వేసిన హుండీలో కానుకలను లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. హుండీ లెక్కింపు చేయగా రూ. 12,63,028లు, 7 గ్రాముల బంగారు, 200 గ్రాముల వెండి ఆదాయం వచ్చిందని హుండీలో వచ్చిన ఆదాయం మొత్తమును ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కు అప్పగించి దేవాలయం పేరిట జమ చేయాలని తెలపడం జరిగిందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది పురుషోత్తం, మంజు, బ్యాంక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పాల్తూరు, ఉండబండ, చీకులగురికి గ్రామస్తులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

**-వైయస్సార్ విద్యార్థి విభాగం డిమాండ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ , ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయకుండా ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు సాకే పురుషోత్తం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాకే పురుషోత్తం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటారన్నారని , సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తెదేపా కడప లో నిర్వహించిన మహానాడులో పార్టీ ప్రతినిధులు విద్యారంగా నిరుద్యోగ సమస్యలపై చర్చించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్పొరేట్, ప్రవేట్ విద్యాసంస్థలలో నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేలా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు ముందస్తు అక్రమ అడ్మిషన్లు, అధిక ఫీజులు నియంత్రించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లలో నియంత్రించి, పుస్తక వ్యాపారాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వైయస్సార్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు సాకే పురుషోత్తం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్ లు



రాయదుర్గం, మేజర్ న్యూస్: వేసవి సెలవుల సందర్భంగా రాయదుర్గం ఉల్మా ఆధ్వర్యంలో పట్టణంలోని 7 మస్జిద్ లలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శుక్రవారం ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు నిర్వహించిన సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో పిల్లలకు టదీని విద్యఊ సూరాలు , హదీసులు, దువాల గురించి ఆయా కాలనీల్లోని మసీదులలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా పిల్లలను ప్రోత్సాహిస్తూ పట్టణంలోని హెల్పింగ్ హాండ్స్ ఫ్రెండ్స్ గ్రూప్ తరఫున పిల్లలకు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైపుల్లా తో పాటు ఆయా మస్జీద్ ల కమిటీ సభ్యులు న్యాయవాది అబ్దుల్ వహాబ్ ,ఆడిటర్ అబుబక్కర్ ,చమ్మా అస్లాం ,బ్రెడ్ శర్మస్ , రేషమ్ అమాన్ ,మహమ్మద్ రఫీక్ ,మహమ్మద్ షఫీ పాల్గొన్నారు.

## విజయవంతంగా భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ మహాసభ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ 9వ నగర మహాసభ సిఐటియు ఆఫీసులో కామ్రేడ్ హరి ప్రభు ప్రాంగణంలో జె నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, సిఐటియు ఉపాధ్యక్షుడు రామ్ రెడ్డి, సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, మూర్తుజ హాజరై ప్రస్తుత రాజకీయ పరిస్థితులు ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా హిట్ అండ్ రన్ రద్దు చేయాలని స్థానికంగా రాపిడో ఓలా ఓవర్ లను తక్షణము రద్దు చేయాలని ఫైనాన్స్ వేధింపులు ఆపాలని ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా లోన్లు మంజూరు చేసి ఆటోలు ఇప్పించి ఆటో డ్రైవర్ను ఆదుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. నూతనంగా కార్యదర్శిగా ఎన్టీఆర్ శ్రీనివాసులు, అధ్యక్షులుగా ఆజం భాష, కోశాధికారిగా ఆదినారాయణ, వీరి తోపాటు 12 మంది ఆఫీస్ బేరర్స్ పదిమంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




# సూపర్ సిక్స్ హామీల అమలు ఊసే లేని మహానాడు

**- వైయస్ జగన్ ను విమర్శించడం... చంద్రబాబు పై పొగడ్తలకే మహానాడు పరిమితం**

**- జూన్ 4న వెన్నుపోటు దినోత్సవం ను జయప్రదం చేయండి**

**- వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి విమర్శ**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: కడప జిల్లాలో మూడు రోజులపాటు జరిగిన టిడిపి పార్టీ మహానాడులో ఆ పార్టీ అధినేత చంద్రబాబును నాయకుల పొగడ్తలు... మాజీ సీఎం వైయస్ జగన్ ను విమర్శించడం తప్ప.... ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఎప్పుడు అమలు చేస్తామనే ఊసే ఎత్తలేదని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి విమర్శించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా సూపర్ సిక్స్ హామీల అమలు చేయకుండా... మహానాడులో చంద్రబాబు ప్రజలు వైకుంఠపాళీగా ఉండొద్దు... హామీలు నెరవేర్చాలంటే.. అధికారం నుంచి నన్ను దించొద్దని... మళ్లీ నన్ను గెలిపిస్తే హామీలను కచ్చితంగా అమలు చేస్తామని... చెప్పడం చూస్తే.. ప్రజలను చంద్రబాబు మరోసారి వంచించారని గుర్తు చేశారు .చంద్రబాబు, నారా లోకేష్ లను పొగుడుతున్నట్లు ఎన్టీ రామారావు ఏఐ వీడియో విడుదల చేయడం ఆశ్చర్యానికి గురిచేసింది అన్నారు. ఎన్టీ రామారావు బతికున్నప్పుడే హాయ్ నువ్వు పార్టీ నుంచి సస్పెండ్ చేసి.... ఆయనపై చెప్పులు విసిరించి... అవమానించిన సంగతి ప్రజలందరికీ తెలుసని అనంత వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. మహానాడులో చంద్రబాబు రాయలసీమ బిడ్డ అని చెప్పుకోవడం సంతోషకరమని.. అయితే 4 ఏళ్ల రాజకీయ చరిత్రలో చంద్రబాబు రాయలసీమకు ఏమి మంచి చేశారో... సమాధానం చెప్పాలన్నారు. 40 టీఎంసీలు హంద్రీనీవా ప్రాజెక్టును ఐదు టీఎంసీలకు కుదించి రాయలసీమకు అన్యాయం చేశారని, గండికోట రిజర్వాయర్ నిర్మాణంపై చంద్రబాబు ఏనాడు శ్రద్ధ చూపలేదని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతనే 27 టిఎంసిలు తీసుకొచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పనులు చేస్తుంటే కోస్తా జిల్లా నేతలతో ... ధర్నాలు చేయించిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు .. ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంచన గురి చేయడాన్ని నిరసిస్తూ జూన్ 4న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో, ఆర్డిఓ కు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# భూస్వామికి ప్రభుత్వ స్థలంలో రాజమార్గం

**-పేదల పట్టాలకు లేని స్థలం.. బడా బాబులకు సొంతమా ?- ముడుపుల మత్తులో రెవెన్యూ అధికారుల నిర్వాకం**

లేపాక్షి, మేజర్ న్యూస్ : పేదవారి పట్టాలకు చట్టాలు చెప్పే అధికారులు పేద్దోని మాటలకు, మూట లకు ఏకంగా ప్రధాన రహదారికి అడ్డంగా వున్న ప్రభుత్వ స్థలం లో ఓ భూస్వామికి ప్రభుత్వ నిభందన లను తుంగలో తొక్కి రాజమార్గంలో రహదా రికి స్థలం వదిలిన సంఘటన లేపాక్షి మండలం కంచి సముద్రం పొలంలో చోటు చేసుకుంది. ఏన్నో ఏళ్లగా ఇళ్లులేని నిరుపేదలు పట్టాలు కోసం అధికారులు చుట్టు తిరిగితే సర్వేనెంబర్ 86లో కర్ణాటక ఆంధ్ర సరిహద్దులో పోయే రహదారి పక్కనే 30 ఇంటి స్థలాలను కేటాయించారు. దీని వెనకనే ఉన్నా కర్ణాటకకు చెందిన భూస్వామికి పేదల స్థలంలో నుండి రహ దారిని ఏర్పాటు చేసారు. అయితే సదరు భూస్వామికి కొనుగోలు చేసిన భూమికి మూడు వైపులా రెవెన్యూ స్కెచ్ ద్వారా సొంత భూమితో పాటు రహదారి ఉన్నప్పటికి ప్రధాన రహదారి నుండి దారిని వదిలితే లక్షలలో ఉన్న భూమి కోట్లలో చేరుతుందని ప్రత్యేకంగా అవగా హన కల్పించి ప్రభుత్వ భూమిలో రహదారిని ఏర్పాటు చేయడం పట్ల పలువురు విమ ర్శలు వ్యక్తం చేస్తు న్నారు. అయితే ఈ భూస్వామికి వదిలిన స్థలంలో ఇళ్లులేని మరో నలుగురు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వుంటే పేదరికానికి సహాయ పడిన అధికారులుగా మిగిలి పోయేవారు. ఇప్పటికైనా సంబంది త పాలకులు రెవెన్యూ అధికారులు ఈ ప్రభుత్వ స్థల రహదారిపై దృష్టిపెట్టి ప్రధాన ద్వారాన్ని మూసి ఈ స్థలంలో పేదలకు ఆశ్రయం కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.



**రహదారిని మూసి పేదలకు పట్టాలు ఇవ్వండి**
**శివప్ప, సిపిఐ మండల కార్యదర్శి**



కోట్ల రూపాయల భూస్వాములపై ఉన్న అభిమానం గూడు, నీడ లేని నిరుపేదలపై ఎందుకు కనికరం లేదని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్నోసార్లు సిపిఐ ఆధ్వర్యంలో ఆ రహదారిని అడ్డుకుని భూస్వామి చేతిలో ఉన్న ప్రభుత్వ భూము లను తిరిగి ప్రజలకు ఇవ్వాలని ఎన్నోసార్లు ధర్నా, నిరసనలు తెలిపిన అధికారులు మాత్రం ఆ భూస్వా మికే కొమ్ముకాసారనే ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని అధికారులు ఆధీనం లోకి తీసుకుని పేదల కు పట్టాలు ఇస్తే మంచిదన్నారు. పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడతామన్నారు.

# కీలక పోస్టులలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులను నియమించాలి

**- జిల్లా కలెక్టర్‌కు ఆలిండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం వినతి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని ప్రభుత్వ శాఖలలో ప్రస్తుతం జరుగుతున్న ఉద్యోగుల బదిలీలలో ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులను కీలక పోస్టుల్లో నియమించాలని నియమించాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎం రవిశంకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ 1993 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ బి ఆరోరా ఇచ్చిన ఆదేశాల ప్రకారం, అని రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య మంత్రులతో కేంద్ర ప్రభుత్వం జరిపిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయం మేరకు ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులకు అన్ని శాఖల్లో కీలక పోస్టుల్లో నియమించాలని కోరారు.ఫోకల్ పాయింట్స్ లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వని కారణంగా వారు ఎన్నో కష్టనష్టాలకు లోనవుతున్నారన్నారని,. సంవత్సరాల తరబడి జిల్లా హెడ్ క్వార్టర్స్ కు దూరంగా ఉంటున్నారని, అలానే శాఖలోని కీలక పోస్టుల్లో పోస్టింగులు నిరాకరించడం వల్ల ఎస్సీ ఎస్టీ ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇంజనీర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వాటర్ ట్యాంక్ వద్ద సిఐటియు 5వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, వివి రమణ మాట్లాడుతూ 1970 మే 30న సిఐటియు ఆవిర్భవించి నట్లు తెలిపారు. నాటి నుండి నేటి వరకు కార్మిక సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తుంది. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కార్మికులకు, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికుల కు, గ్రాడ్యుటి కల్పించాలని, కార్మికులు పనిచేస్తూ మరణిస్తే, ప్రమాద బీమా, కల్పించాలని, కార్మికులకు అక్రమ తొలగింపులు ఆపాలని రాజకీయ వేధింపులు ఆపాలని, లేబర్ కోడ్ రద్దు చేయాలని, పోరాటాలు చేస్తున్న సంఘం సిఐటియు పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుళ్లాయప్ప, పంచాయతీ కార్మికులు అంజనప్ప, నాగేంద్ర, మా భాష, సూరి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌కు తరలిరండి ఎంఈఎఫ్




కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు పొంది నేడు ఢిల్లీ నుంచి వరంగల్ కు విచ్చేస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలకడానికి చలో వరంగల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎం ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత పవర్ పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ను రాష్ట్రపతి చేతుల మీదుగా మందకృష్ణ మాదిగ అందుకోవడం జరిగిందన్నారు. కదిరి నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు 10 గంటలకు వరంగల్ పోలీస్ స్టేషన్ తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శివనాథ్, వేమయ్య, ఆంజనేయులు, గంగన్న, పవన్, మురళి తదితరులు పాల్గొన్నారు.


## అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న ముగ్గురికి రిమాండ్



పరిగి మేజర్ న్యూస్:హిందూపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సేవమందిర్ సమీపంలో నాగప్ప, హనుమంతరావు పల్లవి వ్యక్తుల మీద మూడు కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి కర్ణాటక రాష్ట్ర మద్యం టేట్రా 108 హయవార్డ్స్ విస్కీ ప్యాకెట్స్ (11లీటర్లు)ని స్వాధీనపరచుకొని, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించమని శ్రీ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు.అలాగే కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై గతంలో కేసులు నమోదు కాబడిన 16 మంది పాత ముద్దాయిల మీద ఒక్కకరి ఒక్క సంవత్సరం కాలానికి ఒక లక్ష రూపాయలు పూచి కత్తుమీద బైండోవర్ కేసులు నమోదు చేసమన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఐలు పృథ్వి, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ,వెంకటేష్, రమణ,సతీష్, కానిస్టేబుల్స్ అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగదామా, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్ విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం... లౌకిక రాజ్యం సదస్సును జయప్రదం చేయండి

### - మందల రమేష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జూన్ 8న జిల్లా కేంద్రంలోని డిపిఆర్ సి సమావేశ భవనంలో భారత రాజ్యాంగం లౌకిక రాజ్య పరిరక్షణ సమితి సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ సమితి జిల్లా నాయకులు మందల రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఆవరణంలో సదస్సు పోస్టర్లను మందల రమేష్ ఆవిష్కరించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరుకు కులాలు, మతాలు మధ్య ప్రతేక్షంగా, పరోక్షంగా దాడులు, విధ్వంసాలు ప్రతి రోజు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈ సదస్సుకు లౌకిక వాదలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సగ్గిలి ఓబులేసు, బేరిలా రవి,బొమ్మన్న, కురుగుంటు సోము, కళ్యాణ్, నాగరాజు, గోపాల్, మహేష్ రాజు,మల్లేష్, తిమ్మరాజు, జంబయ్య,రాజు,అంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల ఏర్పాటుపై వినతి

## – లోక కల్యాణ్ ప్రజా సాక్షి సమితి రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారాయుడు

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ప్రధాన కూడళ్లలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని లోక కళ్యాన్ ప్రజా సాక్షి సమితి రాష్ట్ర అధ్యక్షులు టి సుబ్బారాయుడు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శుక్రవారం మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మురళీధర్ కు ఆయన వినతి పత్రం అందజ ేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో స్వాతంత్ర సమర యోధుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా వారిని స్మరించుకున్న వాళ్ళమవుతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం పట్టణం లోని న్యాయస్థానము ఆవరణ ముందు భాగములో అదేవిధంగా ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం కూడలి వద్ద మహాత్మా గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. అక్కంపల్లి ప్రధాన కూడలి వద్ద ఉయ్యాల వాడ నరసింహ రెడ్డి విగ్రహం,పాత జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వెనక క్రాస్ వద్ద వడ్డే ఓబన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. నూతన మసీద్ క్రాస్



వద్ద సుభాష్ చంద్రబోస్ విగ్రహా న్నీ,కర్ణాటక బ్యాంక్ ముందు జాన్సీ రాణి లక్ష్మి బాయి విగ్రహం, వై బి హళ్లి క్రాస్ వద్ద చంద్రశేఖర్ ఆజాద్ విగ్రహాలను అదేవిధంగా హరేసముద్రం క్రాస్ వద్ద బాల గంగాధర్ తిలక్ విగ్రహం అదేవిధంగా హిందూపు రం రోడ్ భగత్ సింగ్ విగ్రహం, మళ్లీ నాయకనహళ్లి క్రాస్ వద్ద లాలా లజపతి రాయ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం ద్వారా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మురళీధర్ ను లోక కళ్యాణ్ ప్రజా సాక్షి సమితి రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారాయుడు విన్నవించారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు విరుపాక్షప్ప. నారాయణప్ప,నరసింహప్ప పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులను భర్తీ చేయండి - ఏఐవైఎఫ్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న 10 వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ అనంతపురం ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మలోలా కు ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్ కుమార్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి ,పంపిణీ , సరఫరా సంస్థలలో దాదాపు పదివేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు పై పని భారం పడుతున్నది పనిభారం తో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం డిగ్రీ పట్టభద్రులై నిరుద్యోగులుగా ఉద్యోగాల కోసం చాలా సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు అని పేర్కొన్నారు. విద్యుత్ శాఖలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ, నాయకులు శ్రీనాథ ,నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వాలి - ఏఐటియుసి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా సర్వజన ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు వెంటనే ఇవ్వాలని శుక్రవారం నగర ఏఐటియుసి ఆద్వర్యంలో అనంతపురం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటుతో నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు మాట్లాడుతూ మూడు నెలలుగా శానిటేషన్ కార్మికులకు, రెండు నెలలుగా సెక్యూరిటీ గార్డులకు జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అనేక రూపాలలో మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం జరిగిందని కొన్ని సందర్భాలలో పనులు నిలుపుదల చేయడం జరిగింది అయినప్పటికీ అధికారులలో చలనం రాలేదని జీతాలు ఇవ్వకపోతే కార్మికులు జీవనము ఎలా కొనస్తారని కృష్ణుడు ప్రశ్నించారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ సమస్యలు ఏళ్ళ తరబడి పరిష్కారానికి నోచుకోక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం 16 వేలు వేతనం ఇవ్వాలని ఎంఒయులో పొందుపరిచినా కాంట్రాక్టర్లు ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా వేతనాలు ఇచ్చారన్నారు. కార్మీకులందరికి సమాన వేతనాలు అందించాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలకు పిలుపు నివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాయకులు భార్గవి, పొన్నూరు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆవిర్భావ దినోత్సవం




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :దేశ ప్రగతికి, దేశ ఆర్థిక అభివృద్ధికి నిరంతరం శ్రమించే కార్మికుల హక్కుల సాధనకు, రక్షణ కు సీఐటీయూ అండగా నిలుస్తోందని మండల సిపిఎం కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు మండల కార్యదర్శి బండల వెంకటేష్ పేర్కొన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక హిందూపురం క్రాస్ లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్మికులు, అసంఘటిత రంగాలలోని శ్రామికులు, రైతులు, నిరుపేదల హక్కుల సాధన కోసం సిఐటియు గత 55 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తోందన్నారు. సిఐటియు సాధించిన విజయాలు ఈ సందర్భంగా వారు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఆవాజ్ కమిటీ మండల ప్రధాన కార్యదర్శి బాబ్జాన్, బాబు, పోతులయ్య, రఫీ, ముత్తు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏను రెన్యువల్ చేయాలి

### -ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్



మడకశిర, మేజర్ న్యూస్:ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని కోరుతూ జూన్ నాలుగవ తేదీన కళ్యాణదుర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టే పాదయాత్ర కు మద్దతు తెలుపుతున్నట్లు ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా వసీమ్ బేగ్ మాట్లాడుతూ, ఆర్డీటీ సంస్థ ఎటువంటి లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ అందిస్తున్న ఒక గొప్ప సంస్థ అని అటువంటి స్వచ్ఛంధ సంస్థకు ఎఫ్సీఆర్ఏ ను రెన్యువల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ సంస్థ కార్యకలాపాలు ఆగిపోతే ఎంతో మంది పేద రైతులు, విద్యార్థులు,రోగులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు చర్యలు తీసుకొని వెంటనే యుద్ధప్రాతిపదికన ఆర్డీటీ యొక్క ఎఫ్సీఆర్ఏ ను రెన్యువల్ చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## దళితులపై దాడులు హేమమైన చర్య

తనకల్లు, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో దళితులు, గిరిజనుల పై జరుగుతున్న దాడులు హేమమైన చర్యని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరు గంగులయ్య, రాంప్రసాద్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అనేక ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై దాడులు జరిగి వారికి న్యాయం జరగ కనే, గుంటూరు జిల్లా, తెనాలి దళిత, మైనార్టీ యువకులపై నడిరోడ్డులో బహిరంగంగా విచక్షణా రహితంగా కొట్టడం చాలా దారుణమని ఇది ఖచ్చితంగా మానవ హక్కుల ఉల్లంఘనే అన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు తో పాటు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ను కలుపుకొని ఉద్యమ బాట చేయబడ తామన్నారు.



# సూగూరు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని సూగూరు అభయ ఆంజనేయ స్వామి 45 అడుగుల ఏకశిలా విగ్రహం నిర్మాణం కొరకు వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.ఆదినారాయణ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ. 2,00,000(రెండు లక్షల రూపాయలు) విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ వై.సి.చంద్రశేఖర్ ,వైస్ చైర్మన్ రాయల్ గోపాల్ కమిటీ సభ్యులు కిషోర్ లు ఎం.ఆదినారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆయనకు శాశ్వత సేవ ట్రస్ట్ మెంబర్ సేవలు అందించాలని కోరారు.

# సబ్సిడీ విత్తన వేరుశనగ కోసం పేర్లు నమోదు చేసుకోండి

రాయదుర్గం , మేజర్ న్యూస్: 2025 ఖరీఫ్ సీజన్ లో పంట సాగు కోసం ప్రభుత్వం సబ్సిడీ ధరతో అందించే విత్తన వేరుశెనగకై రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేంద్ర శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. కే6 రకం విత్తనం క్వింటాల్ పూర్తి ధర రూ. 9,300 కాగా ప్రభుత్వం 40% సబ్సిడీ ధరతో రైతులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కావున రైతులు ఆధార్ కార్డు తో పాటు పొలం పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు మరియు మొబైల్ నంబర్ తీసుకొని రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. రాయదుర్గం మండలానికి కెటాయించిన 3వేల క్వింటాళ్ళకు గాను 2,800 కింటాళ్ల కె6 రకం , మిగిలిన 200 క్వింటాళ్ల లేపాక్షి రకం కేటాయించినట్లు ఆయన తెలిపారు.

# స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఖాళీలు పెంచాలని 2వ రోజు ధర్నా..

అనంతపురం విద్య మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతులపై హైకోర్టులో వేసిన కేసు పరిష్కారం కావడంతో 2023 జనవరి 26 నుండి ఏప్రిల్ 30 వరకు 3 నెలల పైగా రూ 2500 గౌరవ వేతనంతో తాత్కాలిక పద్ధతిలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ టీచర్స్ గా పనిచేసిన సెకండరీ గ్రేడ్ టీచర్స్ కు ఇంగ్లీష్ టీచర్స్ పదోన్నతులు ఇవ్వాలని అనంతపురం డిఈఓ ని కలవగా కేవలం 19 ఖాళీలు మాత్రమే ఉన్నాయని చెప్పడంపై ఆందోళన చెందిన ఉపాధ్యాయులు 2023లో తాత్కాలిక పద్ధతిలో ఇచ్చిన 230 స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతుల ఖాళీలను తేల్చాలని అనంతపురంలోని శారద నగరపాలక బాలికోన్నత పాఠశాలలో రెండవ రోజున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పదోన్నతుల జాబితాలోని ఉపాధ్యాయులు జి సూర్యుడు, చంద్రశేఖర్, నాగభూషణ,జయరాం నాయక్, జయపాల్ నాయుడు, సురేష్, నరసింహులు, మురళి, భాస్కర నాయుడు, రవి,మహిళ ఉపాధ్యాయినీలు విజయ శ్రీ, పరిమళ,తులసి, మాధవి,ఆదిలక్ష్మి, కౌసర్ బాను పాల్గొన్నారు. ధర్నాకు మద్దతు ఇచ్చి



ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగేంద్ర పి.ఆర్. టి.యు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఇ ఎఫ్ నాయకులు నారాయణ నాయక్,జయరాం నాయక్, వై య ఆర్ టి యఫ్ నాయకులు నాగిరెడ్డి,శ్రీనివాసులు, రవినాయక్, నాగభూషణ లు ప్రసంగించారు.